



నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం

శుక్రవారం 22-12-2023 పేజీలు9



# టీడీపీ గజదొంగల ముఠా రాజ్యం..!



## రాబోయే రోజుల్లో బురద జల్లుతారు-నేను మిమ్మల్నే నమ్ముకున్నాను

-చింతపల్లి సభలో సీఎం వైఎస్ జగన్

విశాఖపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్ :పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తుంటే గజ దొంగల ముఠా రాజ్యం తట్టుకోలేకపోతోందని సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎనిమిదో తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్స్ పంపిణీ చేపట్టింది. రాష్ట్రంలో రూ.620 కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ గల 4,34,185 ట్యాబ్స్‌ను 9,424 పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని సీఎం జగన్ మోహన్ రెడ్డి చింతపల్లిలో గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ 'పిల్లలకు ఇచ్చే ఆస్తి చదువు మాత్రమేనని, విద్యార్థులకు మంచి చేస్తుంటే విష ప్రచారం చేస్తున్నారన్నారు. విద్యార్థులకు చెడు చేస్తున్నామంటూ తప్పుడు రాతలు రాశారని, పేద విద్యార్థులపై విషం కక్కొద్దని చెబుతున్నానని పేర్కొన్నారు. దిగజారుడు రాతలు రాయొద్దని చెబుతున్నా. పేద పిల్లల చేతిలో ట్యాబ్‌లు ఉంటే చెడిపోతారంట. పేద విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో చదవద్దా?. పేద పిల్లలు ఇంగ్లీష్ మీడియం చదివితే తెలుగు అంతరించుకుపోతుందట. పేదలకు మంచి చేస్తుంటే మీకెందుకు ఈ కడుపుమంట. పేదల పిల్లలకు మంచి చేస్తుంటే కొందరు ఏడుస్తున్నారు. ఇటువంటి దిక్కుమాలిన రాజకీయాలతో యుద్ధం చేస్తున్నాం" అంటూ సీఎం జగన్ ధ్వజమెత్తారు. అప్పట్లో ఒక గజదొంగల ముఠా రాజ్యాన్ని పరిపాలన చేసిందని, ఒక ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, దత్తపుత్రుడు, జన్మభూమి కమిటీల నుంచి మొదలుపెడితే రాష్ట్రంలో ఇసుక నుంచి మొదలుకుని మద్యం, స్కిల్ స్కామ్ నుంచి ఫైబర్ గ్రిడ్ వరకు ఏది ముట్టుకున్నా దోచుకోవడం, దాన్ని పంచుకోవడం, తినుకోవడమే చేశారని ఆరోపించారు. ఇప్పుడు జరుగుతున్న సంక్షేమ పథకాలు ఆ రోజు ఎందుకు జరగలేదు, ఈ ప్రభుత్వంలో ఇన్ని కార్యక్రమాలు ఎందుకు జరుగుతున్నాయో ప్రజలంతా ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. మీ బిడ్డ హయాంలో 31లక్షల ఇళ్లపట్టాలు అందులో మిగతా 2లో

# సీడాప్‌తో 46వేల మందికి ఉపాధి

-ఉపాధికల్పనలో రాష్ట్రం దేశంలోనే తొలి స్థానం-నైపుణ్య శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ ఉద్యోగాల్లో స్థిరపడాలి: ఏపీ ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్ రెడ్డి-విశాఖలో ముగిసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం-హాజరైన పలువురు ప్రముఖులు



**విశాఖపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** నైపుణ్య శిక్షణ పొందిన నిరుద్యోగ యువతీ, యువకులు ఆయా రంగాల్లో స్థిరపడటానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్ రెడ్డి అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని 46 వేల మంది నిరుద్యోగ యువతకు సీడాప్ ద్వారా ఉపాధి లభించిందని పేర్కొన్నారు. ఈ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్), డిడియు-జికెవై (దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన), సాగరమాల, ఉన్నతి ద్వారా శిక్షణ పొంది, బహుళ జాతీయ కంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం వుడా చిల్డ్రన్ మిగతా 2లో

# కనకమ్మా...కరుణించమ్మా...





**విశాఖపట్నం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్:** బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మహోత్సవాలు సందర్భంగా రెండవ గురువారం భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ అమ్మవారికి విశేష పూజ లు నిర్వహించారు. బుధవారం అర్ధ రాత్రి దాటాక శ్రీ అమ్మవారికి మిగతా 2లో

# అందుకే యువగళం సభకు పోటెత్తిన జనం

వచ్చే ఎన్నికలు జగన్‌కు ప్రజలకే-టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాఖపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్ :ప్రజల్లో తిరుగుబాటు వస్తే సీఎం జగన్ అడ్డుకోలేడని నిన్నటి యువగళం నవశకం సభ అద్దం పట్టిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. విశాఖ టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర చరిత్రలోనే అతి పెద్ద సభగా అభివర్ణించారు. యువగళం సభ ఫెయిల్ అవ్వాలని వైసీపీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆరోపించారు. అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా సభ సక్సెస్ చేసిన టీడీపీ-జనసేన శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు వచ్చినట్టు ప్రజలు తండోప తండాలుగా తరలి వచ్చారన్నారు. రానున్న ఎన్నికలు జగన్ కి టీడీపీ మధ్య కాదని, జగన్ కి జనసేన మధ్య కాదని, జగన్ కు ప్రజలకు మధ్య పోటీ అని పేర్కొన్నారు. అందుకే ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చారని, రాష్ట్రంలో త్వరలో మూడు చోట్ల ఇదే తరహాలో మీటింగ్ లు నిర్వహిస్తామన్నారు. మాజీమంత్రి కళా వెంకట్రావు మాట్లాడుతూ జగన్ ప్రజాస్వామ్యాన్ని కాలరాసి, అభివృద్ధిని ప్రక్కనబెట్టి విధ్వంసం సృష్టించాడన్నారు. నియంతృత్వ పోకడలున్న వ్యక్తి జగన్ అని, చేష్టలతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని అందుకే నిన్న యువగళం ముగింపు సభకు ప్రజలు భారీగా తరలివచ్చారని గుర్తు చేశారు. నవశకం సభ ప్రజల ఉద్వేగాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. సభను చూస్తే ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందని, అన్ని మిగతా 2లో



అల్లూరి జిల్లా చింతపల్లిలో నిర్వహించే ట్యాబ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ తదితరులు చిత్రపటాన్ని బహుకరించారు. (మేజర్‌న్యూస్-విశాఖపట్నం)

# టిడ్కో ఇళ్ల నిర్మాణాలు లక్ష్యం చేరాలి

3 వ దశ అందజేత జనవరి లోగా పూర్తి కావాలి
టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ దిశా నిర్దేశం



పార్వతీపురం డిసెంబర్ 21 మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చాలన్న ధ్యేయంతో పట్టణ ప్రాంతాలలో టిడ్ కో ఇళ్ల నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టి లబ్ధిదారులకు స్థిరాస్తిపై యాజమానితనాన్ని కల్పించే దిశగా అడుగులు వేశారని అందులో భాగంగా ఇప్పటికే రెండు దశల ఇండ్ల పంపిణీ కార్యక్రమం పూర్తి కాగా మూడో దశ పంపిణీలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 30 వేల టిడ్‌కోమిగతా 2లో

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

నరసన్నపేట డిసెంబర్ 21 (మేజర్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నరసన్నపేట వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరమునరసన్నపేట సామాజిక ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన మిగతా 2లో



# మాకివ్వాల్సిన కూలిడబ్బు కోసం ఉద్యమాలు చేయాలా?



సర్వీస్ రూల్స్, పదోన్నతుల్లోనూ తప్పని ఇక్కట్టు
7న విశాఖలో 'ఏపీఎంఈఎస్ఏ' తొలి మహా సభ
ఏపీ ఎమ్ ఇ ఎస్ ఏ రాష్ట్ర ప్రథమ మహాసభ బ్రోచర్ ఆవిష్కరణ
- ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు



# టీడీపీది గజదొంగల ముఠా రాజ్యం...!

(మొదటి పేజీ తరువాయి)

22 ఇళ్ల లక్షల ఇళ్ల నిర్మాణాలు మీ బిడ్డ హయాంలో ఎందుకు జరిగించగలుగుతున్నాడు, చంద్రబాబు హయాంలో ఎందుకు జరగలేదో ఆలోచన చేయండి. మీ బిడ్డ హయాంలో వ్యవసాయం మారుతుంది, గ్రామాలన్నీ మారి ప్రతి గ్రామంలోనూ సచివాలయ వ్యవస్థ, ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్‌తో వాలంటీర్ వ్యవస్థ ప్రతి ఇంటికి వచ్చి ఒకటో తేదీన సెలవైనా.. ఉదయాన్నే వచ్చి చిక్కటి చిరునవ్వుతో గుడ్ మార్నింగ్ చెబుతూ అవ్వా,తాతల చేతుల్లో పెన్షన్ ఎలా పెట్టగలుగుతున్నారో ఆలోచన చేయండి. అంటూ చెప్పారు.

**రాబోయే రోజుల్లో ఇంకా బురద జల్లుతారు...!**

రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువ బురద జల్లుతారు. ఇంకా ఎక్కువ మోసాలు చేస్తారు. ఇంకా ఎక్కువ అబద్దాలు చెబుతారు. గుర్తుపెట్టుకోండి. ఎవరైతే మీకు మంచిచేశారో.. వారిని గుర్తుపెట్టుకోండి. ఈ రోజు మీ బిడ్డ మీ కళ్ల ముందు నిలబడి మీ కళ్లలోకి చూసి చెప్పగలుగుతున్నాను.. మీకు మంచి జరిగితే మాత్రం.. మీ బిడ్డకు మీరు తోడుగా నిలబడాలని కోరుతున్నాను. మీ బిడ్డకు వాళ్ల మాదిరిగా ఒక ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 తోడుగా ఉండకపోవచ్చు. ఒక దత్తపుత్రుడి అండ ఉండకపోవచ్చు. కానీ మీ బిడ్డ వాళ్లను నమ్ముకోలేదు. మీ బిడ్డ నమ్ముకున్నది పైన ఉన్న దేవుడ్ని, కింద ఉన్న మిమ్మల్ని మాత్రమే నమ్ముకున్నానని జగన్ వివరించారు. విద్యార్థులకు మంచి చేస్తుంటే విష ప్రచారం చేస్తున్నారని, విద్యార్థులకు చెడు చేస్తున్నామంటూ తప్పుడు రాతలు రాశారంటూ ఎల్లో మీడియాపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. "గిట్టని వాళు జగన్ దుబారా చేస్తున్నాడంటూ మాట్లాడుతున్నారు. దేశంలో ఏ ప్రభుత్వం కూడా పేదలకు ఈ స్థాయిలో ఖర్చుచేయలేదు. ఖర్చు చేసే ప్రతీ రూపాయి భావితరాల కోసమే" అని సీఎం పేర్కొన్నారు.

**నాకు మీరే కొండంత అండ ...**

దేవుడుదయ మీ అందరి చల్లని దీవెనలతో ఈ రోజు మరో మంచి కార్యక్రమం ఇక్కడ నుంచి చేస్తున్నాం. నా గిరిపుత్రుల స్వచ్ఛమైన మనసులు మధ్య నాకు కొండంత అండగా నిలబడే అడవితల్లి బిడ్డల మధ్య, పేదల బిడ్డల బంగారు భవిష్యత్ కోసం ఒక గొప్ప కార్యక్రమం ఇవాల ఇక్కడ నుంచి జరుగుతుంది. ఈ మంచి కార్యక్రమం నా పుట్టిన రోజున మీ అందరి ఆశీస్సులు కోరుతూ... మీ అందరి చిక్కటి చిరునవ్వుల మధ్య మీ అందరి ప్రేమానురాగాలు, ఆప్యాయతల మధ్య జరుపుకోవడం దేవుడి నాకిచ్చిన అదృష్టం.

**మన పిల్లలే మన భవిష్యత్ ...మన వెలుగు**

ఈ రోజు ఇక్కడ నా ఎదుట ఉన్న పిల్లలు, రాష్ట్రంలో ప్రతి ఇంట ఉన్న పిల్లలు.. వీరే మన భవిష్యత్. వీరంతా మన వెలుగులు. వీరంతా మన తర్వాత, మనం వెళ్లిపోయిన తర్వాత కూడా మన రాష్ట్ర భవిష్యత్తును నిలిపే మన వారసులు. వీరి భవిష్యత్తు గురించి ఆలోచించి.. మన రాష్ట్రంలో ఉన్న ప్రతి బిడ్డ, ప్రపంచంలో పోటీపడే పరిస్థితిలోకి రావాలి. ఆ పోటీలో మన పిల్లలు గెలవాలని ఆశిస్తూ.. అధికారంలోకి వచ్చిన వెంటనే 55 నెలలుగా ప్రతి అడుగు కూడా ఒక విప్లవాత్మక మార్పును తీసుకొచ్చే దిశగా పడింది. అందులో భాగంగానే వరుసగా రెండో ఏడాది ఈ రోజు ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న 8వతరగతి పిల్లలకు ట్యాబులిచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు.

**ఎంత మోసానికైనా దిగజారే దుష్టచతుష్టయం...!**

ఒకవైపు జగన్ ఫొటోకు పది తలకాయలు పెట్టి రాష్ట్రం అంతా అప్పులు పాలై పోయిందని రాస్తారు. మరి జగన్ హయాంలో రాష్ట్రం అప్పులు పాలయిపోతుందంటారు. మరోవైపు చంద్రబాబు మేనిఫెస్టో అని చెప్పి.. ఆరు గ్యారంటీలు అని చెపుతాడు. వాటిని వీళ్లు పతాక శీర్షికల్లో బ్రహ్మాండంగా రాస్తారు. వాళ్లు ఇస్తానన్నవి, ఇవ్వక తప్పని పెన్షన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ అన్నీ కలిపితే.. జగన్ ఇచ్చేవాటికన్నా, వాళు చెప్తున్నవి మూడింతలు ఎక్కువ. ఎంత మోసానికైనా వాళ్లు వెనకడుగు వేయరు. గతంలో 2014%--%19 వరకూ వాళ్లే పరిపాలన చేశారు. ఇదే ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, ఇదే దత్తపుత్రుడు ఉన్నారు. ఆ రోజుల్లో రూ.87,612 కోట్ల రైతు రుణమాఫీ చేస్తానన్నారు, వాళ్లనూ మోసంచేశారు. పొదుపు సంఘాల రుణాలు మాఫీచేస్తానన్నారు, వాళ్లనీ మోసం చేశారు. ఇంటింటికీ జాబు ఇస్తాను. జాబు రావాలంటే బాబు రావాలన్నారు, జాబు ఇవ్వకపోతే రూ.2వేల నిరుద్యోగభృతి, అంటే ఐదేళ్లలో ప్రతి ఇంటికీ రూ.1లక్ష. ఒక్కరికంటే ఒక్కరికి ఇచ్చిన పాపాన పోలేదు. ఇంత దారుణంగా అడ్డగోలుగా 2014 నుంచి 2019 వరకు ఎవ్వరినీ వదలకుండా మోసం చేశారు. అవ్వాతాలనూ, రైతులను, పిల్లలను, అక్క చెల్లెమ్మలను మోసంచేశారు. చివరకు వారి మేనిఫెస్టోను ఎవ్వరికీ కనిపించకుండా.. ఇంటర్ నెట్‌లో ఉంటే ప్రజలు ఎక్కడ కొడతారేమోనని దాన్ని నెట్‌లో నుంచి కూడా తీసేశారని వివరించారు.

**నా చెల్లెమ్మ కోరిన పనులు మంజూరు ..!**

నా చెల్లెమ్మ భాగ్యలక్ష్మి ఈ నియోజకవర్గానికి సంబంధించి కొన్ని పనుల మంజూరు కోసం అడిగింది. బీటీ రోడ్లు, బ్రిడ్జిలు కోసం అడిగింది. అన్నింటినీ యుద్ధప్రాతిపదినక మంజూరు చేసి, అడుగులు వేగంగా వేయిస్తాను. ట్రైబల్ ప్రాంతాన్ని ఒక్కసారి చూస్తే ఆశ్చర్యం కలిగించే మార్పులు కనిపిస్తున్నాయి. సాలూరులో మొట్టమొదటసారిగా ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణం వేగంగా జరుగుతోంది. పార్వతీపురం, నర్సీపట్నం, పాడేరులో మూడు మెడికల్ కాలేజీలు వస్తున్నాయి. ఐటీడీఏ పరిధిలో పార్వతీపురం, సీతంపేట, రంపచోడవరం, బుట్టాయిగూడెం, డోర్నాలలో కూడా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం వేగంగా జరుగుతుంది. కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ వేగంగా నిర్మాణం జరుగుతుంది. ఇవన్నీ గతంలో లేనివి కేవలం ఈ 55 నెలల్లో మీ బిడ్డ హయాంలో మాత్రమే జరుగుతున్నాయని మరొక్కసారి గుర్తుపెట్టుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నానని సీఎం వైయస్.జగన్ తన ప్రసంగం ముగించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు గుడివాడ అమర్‌నాథ్ , బొత్స సత్యన్నారాయణ, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, ఎంపీ జి. మాధవి, జెడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, ఎమ్మెల్యేలు భాగ్యలక్ష్మి, జీసీసీ ఛైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, విద్యా శాఖ అధికారులు కాటంనేని భాస్కర్, ప్రవీణ్ ప్రకాష్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఐటీడీఏ పీఓ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## మాకివ్వాల్సిన కూలిడబ్బు కోసం ఉద్యమాలు చేయాలా?

విశాఖపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్ ఉద్యోగులు దాచుకున్న, పని చేస్తున్న కూలి డబ్బు కోసం కూడా ఉద్యమాలు చేయాల్సి వస్తోందని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు గతంలో 92రోజుల పాటు ఉద్యమాలు చేస్తే ప్రభుత్వం రూ.6,500కోట్లు విడుదల చేసిందని, మళ్లీ ఇప్పుడు ఆ దిశగా తమను పంపించొద్దని ఆయన సూచించారు. రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్లయినా ఇప్పటికీ సర్వీస్ రూల్స్ విషయంలో ప్రభుత్వాలు మాట్లాడకపోవడం దారుణమన్నారు. పదోన్నతల విషయంలో ఇక్కట్లు తప్పడం లేదన్నారు. ఏపీ మున్సిపల్ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీఎంఈఎస్ఏ) తొలి మహా సభ విశాఖలోని గురజాడ కళాక్షేత్రంలో వచ్చే నెల 7వ తేదీన నిర్వహించనున్నట్టు బొప్పరాజు స్పష్టం చేశారు. సిబ్బంది లేని మున్సిపాలిటీలు ఏపీలో కొత్తగా ఇచ్చిన మున్సిపాలిటీలకు సరిపడా సిబ్బందినివ్వలేదని, ఇప్పటికే ఉన్న మున్సిపాలిటీల్లో సిబ్బంది కొరత వేధిస్తోందని బొప్పరాజు ఆరోపించారు. ఉద్యోగులకు సరెండర్ లీవ్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, మెడికల్ రియంబర్స్‌మెంట్ వంటివి సకాలంలో ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం జీతభత్యాలిచ్చే దిక్కే లేదని, తాము దాచుకున్న డబ్బు కోసం కూడా ఉద్యోగులు ఇక్కట్లు పడుతున్నారన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సెల్లార్‌లో ఉన్న 'జెమ్స్' భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీఎంసి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వివి వామన్ రావు, ఏపీఎంఈఎస్ఏ అధ్యక్షుడు దొప్పలపూడి ఈశ్వరరావుతో కలిసి ఆయన మాట్లాడారు. ఏపీలోని 17కార్పొరేషన్ల పరిధిలో ఉన్న వేలాది మంది ఉద్యోగులంతా ఏకతాటిపైకి తీసుకురావాలన్నదే ఆ సంఘం ముఖ్యోద్దేశ్యమని బొప్పరాజు తెలిపారు. ఉద్యోగుల్లో ఐక్యత కోసం అంతా సమష్టిగా పని చేయాలన్నారు. ఉద్యోగుల హక్కులు, ప్రయోజనాల్ని కాపాడేందుకే ఏపీఎంఈఎస్ఏ పని చేస్తుందన్నారు. 7న జరగనున్న తొలి మహా సదస్సుకు ప్రత్యేక అతిథులుగా ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, మున్సిపల్ మంత్రి ఆదిమూలపు సురేష్ హాజరవుతారన్నారు. వేలాది మంది మున్సిపల్ ఉద్యోగుల మధ్య జరగనున్న ఈ సదస్సును విజయవంతం చేయాలని ఏపీఎంఈఎస్ఏ అధ్యక్షులు దొప్పల పూడి ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అక్కరబోయిన అప్పలరాజు, కోశాధికారి ఎం రవి, తదితరులు కోరారు. కార్యక్రమంలో జెమ్స్ గౌరవాధ్యక్షులు వీవీ వామన్‌రావు, వి ఎం సి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి నర్సింగరావు (సింగ్), ఏపీ జేఏసీ విశాఖ జిల్లా చైర్మన్ నాగేశ్వరరావు, ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారం, విజయనగరం జిల్లా ఏపీఎంఈఎస్ఏ అధ్యక్షులు అప్పలరాజు, విశాఖ జిల్లా అధ్యక్షులు పీతల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బిర్లంగి శంకర్రావు, జెమ్స్ అధ్యక్షులు ఆడప అప్పలనాయుడు, కోశాధికారి సన్నీ, ఉమెన్ సెక్రటరీ పి. పద్మజ, విశాఖ జిల్లా అవుట్ సోర్సింగ్ విభాగ అధ్యక్షులు శ్రీనుబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ల సంఘం అధ్యక్షుడు మంగరాజు, శివతో పాటు ఉద్యోగుల సంఘాల నేతలు గణపతి, రాజేష్, వి. శ్రీనివాసరావు, వీరబాబు, అప్పలరాజు, ప్రసన్న, పోలారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏపీఎంఈఎస్ఏ రాష్ట్ర ప్రథమ మహాసభ బ్రోచర్లు ఆవిష్కరించారు.

## టిడ్‌కో ఇళ్ల నిర్మాణాలు లక్ష్యం చేరాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్ల పంపిణీకి 2024 జనవరి నెలాఖరు నాటికి లక్ష్యంగా చేసుకుని అడుగులు ముందుకు వేస్తున్నామని రాష్ట్ర టిడ్ కో చైర్మన్ జమ్మన ప్రసన్నకుమార్ స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర కార్యాలయంలో టిట్కో ఎండి సిహెచ్ శ్రీధర్, ముఖ్య ఇంజనీరింగ్ అధికారి గోపాలకృష్ణారెడ్డి, మరియన్నలతో కలిసి సమీక్ష సమావేశాన్ని చేపట్టారు. ముందుగా ఇప్పటివరకు లబ్ధిదారులకు అందజేసిన 85 వేల టిడ్ కో జిల్లా సముదాయాల ప్రాంతాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు, త్రాగునీరు కరెంటు సరఫరా రోడ్లు నిర్మాణము కాలువల నిర్మాణం తదితర అంశాల అందుబాటుపై సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల తాను పర్యటించిన ప్రాంతాలలో తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం అలాగే సాంకేతిక ఇతర కారణాలతో అర్ధాంతరంగా నిలిచిన కొన్ని సమస్యల పట్ల అధికారులతో చర్చించి సత్వరమే వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న జనవరి నెలాఖరులోగా సీఎం ఆదేశాల మేరకు 30 వేల మంది లబ్ధిదారులకు ఇంటి యాజమాన్య హక్కులు కల్పించే దిశగా టిడ్ కో ఇళ్ల అప్పగించేందుకు సంబంధిత ప్రాంతాల కాంట్రాక్టింగ్ ఏజెన్సీ లతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ సకాలంలో పనులు పూర్తయి లబ్ధిదారులకు దరిచేరేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా లబ్ధిదారులకు రుణ సదుపాయాన్ని మరింత వేగవంతం చేసి మెప్మా మున్సిపల్ అధికారులతో చర్చించి ఎప్పటికప్పుడు బ్యాంకులతో సమన్వయం చేసుకుంటూ రుణాలు మంజూరయ్యేలా చర్యలు చేపట్టడం ద్వారా ప్రభుత్వానికి రావలసిన మూలధనం సమీకరించే దిశగా అధికారులు ముందుకు పోవాలని తెలిపారు. అంతిమంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నవరత్నాలు కార్యక్రమంలో కీలకమైనది పేదలందరికీ ఇల్లు విషయాన్ని గ్రహించి అధికారులు మరింత చొరవ చూపి ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ విధానం సఫలీకృతం అయ్యేవిధంగా ముందుకు పోవాలని కోరారు.

మరో మారు టిడ్ కో చైర్మన్ గా జమ్మా న ....

రాష్ట్ర టిడ్ కో చైర్మన్ గా జమ్మానా ప్రసన్న కుమార్ నియామకం పట్ల అధికారులు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఆమేరకు రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో అధికారులు ఆయనకు అభినందించడం జరిగింది. సీఎం జగన్ మోహన్ రెడ్డి తనపై ఉన్న నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించినందున మరోమారు ఈ అవకాశాన్ని జగన్ మోహన్ రెడ్డి కల్పించారని అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రసన్నకుమార్ ఈ సందర్భంగా తెలిపారు. తనకు అవకాశాన్ని పొడిగించడం పట్ల సహకారం అందించిన పార్టీ పెద్దలకు ముఖ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నాగేశ్వరమ్మ, నోడల్ అధికారి విజయ్ కుమార్, జిఎం హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణదాస్, రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ ధర్మాన కృష్ణ చైతన్య ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం బాక్సింగ్ విజేతలకు ట్రోఫీ, నగదు బహుమతులు




అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం బాక్సింగ్ కప్ పోటీలు నేటితో ముగిసాయి.ముగింపు వేడుకలల్లో రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొని విజేతలకు ట్రోఫీ నగదు బహుమతి ప్రదానం చేసారు.ఈ సందర్భంగా క్రీడాకారులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానుల కోలాహలం మధ్య కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తు న్నారన్నారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులను అభినందించి మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు,ఆంధ్ర ప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకట రెడ్డి మాట్లాడుతూ గత మూడేళ్ళుగా జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సీఎం బాక్సింగ్ కప్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుంచి 280 మంది బాక్సింగ్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ కనబరచారన్నారు.విజేతలుగా నిలిచిన విశాఖపట్నం టీం కు ,రన్నర్ గా నిలిచిన విజయనగరం టీం లను అభినందించారు. ఉత్తర నియోజకవర్గ వైస్సార్ సీపీ సమన్వయకర్త కేకే రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువ క్రీడాకారులకు ఈ టోర్నమెంట్ ఎన్నో సదవకాశాలు కల్పించిందన్నారు.మరిన్ని టోర్నమెంట్ లు నిర్వహించి క్రీడాకారులకు అవకాశాలు కల్పించాలని కోరారు.ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఏం ఎస్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడా పోటీల నిర్వహణలో క్రీడాకారులకు,కోచ్ లకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా టోర్నమెంట్ నిర్వహించామని తెలిపారు.తమకు సహకరించిన నాయకులకు, అధికారులకు,కోచ్ లకు,క్రీడాకారులకు కృత్షతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు.జీసీసీ చైర్ పర్సన్ శోభా స్వాతి రాణి,వైస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు సుబ్బి రెడ్డి,రొంగలి జగన్నాథం,జిల్లా బాక్సింగ్ అధ్యక్షుడు అధ్యక్షుడు యల్లపు రఘురాం,కాయల సూరా రెడ్డి, కాయల కృష్ణ రెడ్డి ఏ యూ పీడీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు.

# సీడాప్‌తో 46వేల మందికి ఉపాధి

(మొదటి పేజీ తరువాయి)



ఎరినాలో గురువారం ఉదయం నిర్వహించారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన(డి.డి.యూ-జి.కె.వై) ద్వారా ప్లేస్‌మెంట్స్ పరంగా దేశంలో 1వ స్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచింది అదేవిధంగా సంఖ్య పరంగా 3వ స్థానంలో నిలిచిందన్నారు. నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ, దేశంలో చాలా రాష్ట్రాలు ఉన్నప్పటికీ నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడంలో సీడాప్ దేశంలోనే మనరాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని, శిక్షణ నివ్వడంలో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలో నిలవడం హర్షనీయమని అన్నారు. ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ సీడాప్ ద్వారా 46 వేల మందికి ఉపాధి లభించడమంటే 46వేల కుటుంబాలకు ఆర్థిక ఆసరా అని, శిక్షణ పొందిన విద్యార్థులు గుర్తించాలని అన్నారు. దీన్ని ప్రోత్సహించిన ముఖ్యమంత్రి, విద్యార్థుల్లో మరింత నైపుణ్యతను పెంపొందించడానికి 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ యాప్ తో ట్యాబులను పంపిణీచేయడం అభినందనీయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహకారంతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన



అభిలషించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ పి.అజయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో విద్య, నైపుణ్యం, ఉపాధి తప్పనిసరి అని, విద్యను పూర్తి చేసి నైపుణ్యం కొరకు వచ్చిన వారికి ఇక్కడ శిక్షణను ఇచ్చి, ఉపాధి కల్పించే బాధ్యత ఈ సంస్థ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసి, ఉపాధి పొందిన వారందరూ మరి కొందరికి స్ఫూర్తి కావాలని పిలుపునిచ్చారు. సీడాప్ చైర్మన్ ఎస్.శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసిన వారు తమ గ్రామ, పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు తెలియజేయాలని అన్నారు. తద్వారా వారి కుటుంబాలకు ఆసరా కాగలదని అభిప్రాయపడ్డారు. సీడాప్ సి.ఇ.ఓ ఎం.కె.వి.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రోత్సహంతో సీడాప్, డిడియు-జికెవై, సాగరమాల, ఉన్నతి సంస్థల ద్వారా ఈ ఐదేళ్లలో 47వేల మందికి శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన వింగ్ ఉపాధ్యక్షులు కొండా రాజీవ్‌గాంధీ, టెలీకం సెక్టర్ స్కిల్ కౌన్సిల్ సి.ఇ.ఓ అరవింద్ బాలి, శ్రీకాకుళం, విశాఖపట్నం డి.ఆర్.డి.ఎ., పి.డీలు డా.డి.వి.విద్యాసాగర్, ఎం.ఎస్.శోభారాణి, వివిధ సంస్థల హెచ్.ఆర్ లు మహ్మద్ అజారుద్దీన్, అప్పల రాజు,కరుణాకర్,అప్పారావు, సీడాప్ పూర్వపు విద్యార్థులు, శిక్షణ పొందుతున్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కనకమ్మా...కరుణించమ్మా...

(మొదటి పేజీ తరువాయి)



పంచామృతాభిషేకాలు సహస్ర నా మార్చనలు నిర్వహించారు. ఈ పూజలు అనంతరం భక్తులకు శ్రీ అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేక క్యూ లైన్లలో భక్తులు శ్రీ అమ్మవారి దర్శించుకుని విశేష పూజల్లో పాల్గొన్నారు. శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయం చైర్మన్ కొల్లి సింహాచలం, ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ ఎగ్జిక్యూట్ ఆఫీసర్ కె. శిరీష పరిరక్షణలో రెండో గురువారం పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. వృద్ధులు మహిళలు పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. టౌన్ కొత్త రోడ్ నుండి బాలింతలు, వృద్ధులు,పిల్లల కోసం దేవస్థానం ప్రత్యేక ఉచిత ఆటోలను నడిపింది,ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి దేవస్థానకు విచ్చేసిన భక్తుల కోసం ఉచిత బస్సు సర్వీసును నడిపింది. క్యూల్లో ఉన్న భక్తులకు త్రాగునీరు, ఉచిత మజ్జిగ వంటివి పంపిణీ చేశారు. పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.శ్రీ జగన్నాథ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టీటీడీ శ్రీ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించింది. రెండో గురువారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ అమ్మవారిని దర్శించుకునేందుకు పోటీ పడ్డ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

# అందుకే యువగళం సభకు పోటెత్తిన జనం

(మొదటి పేజీ తరువాయి)

వర్గాల ప్రజలు సభకు హాజరై దిగ్విజయి భవ అని ఆశీర్వదించారని తెలిపారు. ఈ సభతో ఓటమి ఖాయమని జగన్ కి తెలిసిందన్నారు. మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ తర్వాత జరిగిన భారీ బహిరంగ సభ ఇదేనని టీడీపీ-జనసేన పొత్తు తర్వాత జరిగిన మొదటి సభకు విశాఖ వేదిక కావడం అదృష్టంగా బావిస్తున్నామన్నారు. ఆ అవకాశం ఇచ్చిన అధినేత చంద్ర బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు. సభ విజయవంతం కాకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అడ్డంకులు సృష్టించి, ఏయూ గ్రౌండ్ ఇవ్వడానికి నిరాకరించారని, అలాగే గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఆర్టీసీ బస్సులు ఇవ్వలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ జగన్ అయిదేళ్లుగా గిరిజనులను మర్చిపోయారని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గిరిజనులు గుర్తుకొచ్చి ఇవాళ చింతపల్లిలో గిరిజన సభ నిర్వహిస్తున్నారని, విద్యార్థులకు టాబ్ లివ్వడం వెనుక నీ దురుద్దేశాన్ని గిరిజనులు గుర్తించారన్నారు. నమ్మిన గిరిజనులను మోసం చేసి, బాక్సయిట్ విషయంలో గిరిజనులకు ఇచ్చిన మాట తప్పావని , వచ్చే ఎన్నికల్లో జగన్ కు గిరిజనులు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ జగన్ కు పుట్టినరోజు నాడు ఓ సలహా ఇస్తున్నానని, ఎందుకు ఇన్ని వేల ఎకరాలు దోచేస్తున్నావో చెప్పాలని, ఎవరికయినా ఆరడుగుల స్థలం కావాలి...నువ్వు పొట్టోడివి కాబట్టి నీకు మూడు అడుగులు చాలు అంటూ ఎద్దేవా చేశారు. నువ్వు అరెస్టవుతావ్ అంటే మీ వైసీపీ వాళ్ళు నన్నడుగుతున్నారని, నీపై 31 కేసులున్నాయి, సీబీఐ దగ్గర పెద్ద రిపోర్ట్ ఉందని, ఇన్ని కేసులున్న నువ్వు బయట ఉన్నావని, ఏ నేరం చెయ్యని చంద్రబాబు ని అరెస్ట్ చేశావని, అందుకే నిన్ను 420 సీఎం అంటానని, గూగుల్ ని అడిగినా నువ్వు 420 సీఎం అని చెబుతుందని విమర్శించారు. తాండవ జలాశయానికి నీరు వచ్చే ప్రాంతంలో హైడెల్ ప్రాజెక్ట్ కట్టడం వల్ల తాండవ కింద 50వేల ఎకరాలు ఎడారిగా మారిపోతుందన్నారు. విశాఖ అటవీ ప్రాంతంలో టేకు చెట్లు కొట్టేసి, గంజాయి పండిస్తున్నారని, మైదాన, నగర ప్రాంతాలు దోచి, ఇప్పుడు గిరిజన ప్రాంతాలు దోచేస్తున్నావని, గిరిజన ప్రాంతానికి మెడికల్ కాలేజ్ శంఖు స్థాపన చేసి నాలుగేళ్లు అయినా అతిగతి లేదని, మరో మూడు నెలల్లో ఎన్నికలు పెట్టుకుని మళ్ళీ ఇప్పుడు శంఖు స్థాపనలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు పల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వార్డు సచివాలయాల్లో ముఖ్యమంత్రి జయంతి వేడుకలు



గాజువాక ,మేజర్ న్యూస్(గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులలో వెలుగులు నింపిన జననేత, సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను సచివాలయ ఉద్యోగుల ఘనంగా నిర్వహించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన దినంను సచివాలయం దినముగా జరుపుకోవాలని డెమొక్రటిక్ అసోసియేషన్ 69/21 అధ్యక్షులు సూర్య ఇచ్చిన పిలుపుమేరకు గురువారం నాడు రాష్ట్రంలోని అన్ని సచివాలయాలలో కేక్ కటింగ్ జరిపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. డెమొక్రటిక్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్య ఆధ్వర్యంలో గాజువాక లో జనరేషన్ యువ వెల్ఫేర్ సొసైటీ వారి అనాథశ్రయం లో పిల్లలు చే కేక్ కటింగ్ చేయించు పిల్లలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రెటరీస్ అశోక్ కుమార్, కృష్ణమూర్తి, ఉరఫ్ రమేష్, జోగినాయుడు,రాంబాబు,రాములు, రజియా బేగం,రమణి,పి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### అంగన్ వాడీ అక్క, చెల్లెమ్మల డిమాండ్లను పరిష్కరిస్తాం..

## తక్షణమే విధుల్లో చేరాలి

**-అధ్యయనం చేసి పరిష్కరించేందుకు మూడు నెలల సమయం అవసరం**
**-గ్రాట్యుటీ పెంపు, మినీ సెంటర్ల అప్‌గ్రేడ్, పదోన్నతి కల్పన వంటి డిమాండ్లకు సానుకూలమని ప్రకటన-సీఎం జగన్ మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి**
**-విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ**

విశాఖపట్టణం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్ :అంగన్ వాడీ అక్క, చెల్లెమ్మల డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని, మూడు నెలల సమయంలో అన్నింటికీ పరిష్కారం చూపిస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఇటీవల మంత్రుల బృందం, అధికారులతో జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చిన అన్ని అంశాలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. వీటిపై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశామని, అక్కడ నుంచి స్పందన వచ్చిన వెంటనే అధ్యయనం చేసి అక్క, చెల్లెమ్మలు కోరిన మాదిరిగానే నిర్ణయం తీసుకుంటామని అన్నారు. గత కొన్ని రోజుల నుంచి అంగన్వాడీలు చేపడుతున్న సమ్మెపై స్పందిస్తూ విశాఖపట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో గురువారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి సూచించిన పలు అంశాలను వివరించారురాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ తేదీ. 15.12.2023న మంత్రుల బృందంతో సహా వివిధ స్థాయిల్లోని యూనియన్ల ప్రతినిధులతో ప్రభుత్వం అనేక చర్చలు జరిపిందని, ఈ కింద పేర్కొన్న డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పరిగణించిందని వెల్లడించారు.

సంక్షేమం రూపంలో రూ.కోట్ల సాయం

మంత్రి మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా జగనన్న విద్యా దీవెన, ఆసరా, రైతు భరోసా, జగనన్న వసతి దీవెన, ఆరోగ్యశ్రీ మొదలైన పథకాల ద్వారా అంగన్వాడీ వర్కర్ల కుటుంబాలకు రూ.655 కోట్ల మేర, హెల్పర్ల కుటుంబాలకు రూ. 758 కోట్ల మేర లబ్ది చేకూరిందని పేర్కొన్నారు. పర్యవేక్షణను సులభతరం చేయడానికి గాను రూ.85.47 కోట్ల విలువైన మొబైల్ ఫోన్లు అందించామని, సంవత్సరానికి రూ.12 కోట్లకు అవసరమైన 4జీబీ, 2జీబీ ఇంటర్నెట్ ఛార్జీలను ప్రభుత్వం భరిస్తుందని వివరించారు. మూడు సంవత్సరాల విరామం తర్వాత రూ.16 కోట్ల వ్యయంతో యూనిఫాం అందించామని పేర్కొన్నారు. అంగన్వాడీల కష్టాలను తగ్గించడానికి ప్రభుత్వం 2020 నుంచి వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ, ఆగస్టు 2023 నుంచి టేక్ హోమ్ రేషన్ కిట్లు గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు పంపిణీ చేస్తున్నామన్నారు. దీని వలన 03-06 సంవత్సరాల మధ్య పిల్లలకు మాత్రమే వంట చేయడం పరిమితం చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. పనితీరును ప్రోత్సహించడానికి ఇప్పటి వరకు రూ.27.80 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. 9 సంవత్సరాల విరామం తర్వాత అర్హత కలిగిన వర్కరుని పదోన్నతి ద్వారా గ్రేడ్.2 సూపర్వైజర్ పోస్టులలో నియమించామని తెలిపారు. ఇప్పటి వరకు 560 మంది వర్కర్లు ప్రయోజనం పొందారన్నారు.

వీటితో పాటు చర్చల్లో వచ్చిన అన్ని అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని, అక్క, చెల్లెమ్మలు వెంటనే విధుల్లో చేరి గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఇబ్బందులకు గురవ్వకుండా వారి సేవలను అందించాలని, ఎవరి మాయలోనూ, ఉచ్చులోనూ పడొద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## పెదగదిలి లో వృద్ధ మహిళలకు చీరలు, బియ్యం పంపిణీ

**- వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్**



ఆరిలోవ, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణీరామన్ ఆధ్వర్యంలో పెదగదిలి జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణీరామన్ మాట్లాడుతూ దేవుని దీవెనలతో , ప్రజల ఆశీస్సులతో ఇలాంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని అన్నారు. ఆనాడు ఎన్నికల ప్రచారం లో భాగం గా ఇచ్చిన హామీలను 99 శాతం పూర్తి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని అన్నారు. అనంతరం న్యూ లైఫ్ బ్లడ్ సెంటర్ సహకారం తో బ్లడ్ క్యాంప్ నిర్వహించారు. 100 మంది వృద్ధ మహిళలకు బియ్యం, చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైల్డ్ వార్డెన్ సత్తి మందా రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు కన్నే టి సుబ్బా రెడ్డి, పి. ఐ బాల రాజు, కనక రాజు, వినోద్, మువ్వల శ్రీను, అర్జున్, కొండమ్మ, రొంగలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ట్యాబుల ద్వారా విద్యార్థులకు ఉత్తమ అభ్యాసన



## జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, డిసెంబరు 21, మేజర్‌న్యూస్:ట్యాబుల సరఫరా వలన విద్యార్థులకు ఇంటికి వెళ్ళిన తరువాత పాఠాలు అభ్యసన చేయడానికి వీలవుతుందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చెప్పారు. గురువారం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థులకు ట్యాబులు అందజేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యార్థులను ప్రపంచవ్యాప్తంగా పోటీపడేలా చేయడానికి ప్రభుత్వ పాఠశాలల్లో బోధన, అభ్యసనలను సరళీకరించే ఉద్దేశంతో విద్యార్థులకు ట్యాబులను ఇస్తున్నట్లు చెప్పారు. గత సంవత్సరం ప్రారంభించిన ఈ కార్యక్రమంలో జిల్లాలో విద్యార్థులకు 16494 ఉపాధ్యాయులకు 3,194 ట్యాబులను సరఫరా చేశారన్నారు. ఈ సంవత్సరం 8వ తరగతి విద్యార్థులకు 15,201 ట్యాబులు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. దీని మూలంగా విద్యార్థులకు ఉత్సాహం గ్రాహకశక్తి పెరిగి తెలివితేటలకు పదును పెట్టే అవకాశం వస్తుందన్నారు. మరింత విజ్ఞానం నాణ్యమైన విద్య నేర్చుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. కార్పొరేటర్లు మందపాటి సునీత, జాజుల ప్రసన్నలక్ష్మి, మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మకమైన అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పుడు విద్యార్థులకు వినూత్నమైన కానుక అందిస్తున్నారని చెప్పారు. 8వ తరగతి నుండే సాంకేతిక రంగాన్ని విద్యార్థులకు అందుబాటులోనికి తీసుకువచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మాజీ అధ్యక్షత వహించగా జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి సుజాత, విద్యాశాఖ ఏడి రవిబాబు ఎలమంచిలి డిప్యూటీ డిఈఓ అప్పారావు ఎంఈఓ లు చిట్టిబాబు, కోటేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మారేపల్లి కొండపై వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు



దేవరాపల్లి, డిసెంబర్ 21(మేజర్ న్యూస్ ) : మండలంలోని మారేపల్లి గ్రామం శారదా నది ఒడ్డున దేవుడు కొండపై వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 23న వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శనానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ధర్మకర్త అవుగడ్డ రామ్మూర్తి నాయుడు గురువారం తెలిపారు. శనివారం ఉదయం 5.45 వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి ఉత్తర ద్వార దర్శనం అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

## పదోవరోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె



ఎస్ రాయవరం మేజర్ న్యూస్ :లికనీస వేతనాలు, గ్రాడ్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరుతూ గత పది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు సమ్మె నిర్వహిస్తున్నారు. ఈరోజు ఎస్.రాయవరం మండలంలో అంగన్వాడీలందరూ మానవహారం నిర్వహించి అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం అంగన్వాడీలు చేస్తున్న ధర్నా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, యూనియన్ నాయకులు లక్ష్మీ, సీతారత్నం, వరలక్ష్మీ,జోగలక్ష్మి. సత్యవతి. వర.రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## కనీస వేతనం ఇచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తాం



దేవరాపల్లి, డిసెంబర్ 21 మేజర్‌న్యూస్ : తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు ఇవ్వాలని,అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని అంగన్వాడీ కార్యకర్తలు స్పష్టం చేశారు.పలు డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ఆందోళన కార్యక్రమం గురువారం నాటికి పదో రోజుకు చేరింది. మండలంలో ఉన్న అంగన్వాడి కార్యకర్తలు మండల కేంద్రంలో బిక్షటన చేసిన అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమానికి సిఐటియు,సిపిఎం నాయకులు డి.వెంకన్న, బి టి దొర మద్దతు పలికారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు వరలక్ష్మి, పద్మ, సన్యాసమ్మ,అమ్మాజీ, కోమలి,రవణమ్మ తదితరులు పాల్గొన్నారు

## యువగళం, నవశకం విజయవంతం తో వైసీపీ కి ఓటమి భయం పట్టుకుంది

అనకాపల్లి, డిసెంబరు 21, మేజర్‌న్యూస్:యువగళం నవశకం మహాసభ కు ఐదు లక్షల మంది పైగా జన సందోహం హాజరై విజయవంతం కావడం తో వైఎస్సార్సీపీ లో ఓటమి భయం పట్టుకుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు అన్నారు. స్థానిక రింగ్ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పొలిట్ బ్యూరో సభ్యులు నందమూరి బాలకృష్ణ లను ఒకే వేదికపై చూసిన తర్వాత తాడేపల్లి ప్యాలెస్ లో జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని నాగ జగదీశ్వరరావు ఎద్దేవా చేశారు. యువగళం పాదయాత్ర ముగింపు కాదని, ఇది నూతన నవశకం ప్రారంభాన్ని సూచిస్తుందని జగన్ రెడ్డి తాడేపల్లి రాజభవనం తలుపులు బద్దలు కొట్టే వరకు సాగే యుద్ధమని,ఇది ప్రారంభం మాత్రమేనని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చాలా అవసరమని తెలుగుదేశం జనసేన పొత్తు చారిత్రాత్మకమని నాగ జగదీష్ అన్నారు. రెండు పార్టీల పొత్తు వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసుకున్నది కాదని, 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం టిడిపి జనసేన పొత్తు పెట్టుకున్న రోజునే వైసీపీకి ఓటమి ఖాయం అయిందని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ప్రజలు కనీసం 160 స్థానాలు, 25 ఎంపీ స్థానాల్లో టిడిపి జనసేన అభ్యర్థులను ఎన్నుకోవాలని లోకేష్ విజ్ఞప్తి చేశారని, జగన్ రెడ్డి అక్రమాలకు అవినీతికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు వస్తే ఈ వైకాపా అరాచక ప్రభుత్వం మూడు నెలల్లో కుప్పకూలి పోతుందని నాగ జగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు. ఇది జగన్ రెడ్డి అహంకారానికి, ఆంధ్ర ప్రజల ఆత్మగౌరానికి మధ్య జరుగుతున్న యుద్ధమని, జగన్ రెడ్డి విధ్వాంశక పాలన వల్ల విద్య,వైద్యం రహదారులతో సహా అన్ని రంగాలను నాశనం చేశారని, రాజ్యాంగ వ్యవస్థలను కుప్ప కూల్చారని, రాజధాని లేని రాష్ట్ర%శీ%గా దేశంలో జగన్ రెడ్డి ఘనత కెక్కారని, రాష్ట్ర ప్రజలకు ఉపాధి, మెరుగైన వైద్యం, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యతను తెలుగుదేశం జనసేన తీసుకుంటాయని, మా నాయకుడు చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా టిడిపి జనసేన ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టోను త్వరలో విడుదల చేస్తారని, పవన్ కళ్యాణ్ , ఇతర టిడిపి నేతల సమక్షంలో అమరావతి, తిరుపతిలో జరిగే ఏదో ఒక బహిరంగ సభలో ప్రకటిస్తారని నాగ జగదీష్ అన్నారు. 2024 లో ఆంధ్రప్రదేశ్ లో మార్పు అత్యవసరమని ఆ మార్పు తీసుకురావడానికి టిడిపి- జనసేన ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని జోస్యం చెప్పారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలని ప్రజలు అకాంక్షిస్తున్నారని, ఇప్పుడు రాష్ట్రమంతా హలో ఏపీ, బై బై జగన్ రెడ్డి అని అంటున్నారని నాగ జగదీష్ చెప్పారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కె.కె.వి.ఎ నారాయణరావు, కడిమిశెట్టి నరసింహారావు, ధనాల విష్ణుచౌదరి, కోట్ని రామకృష్ణ, కుప్పిలి జగన్మోహన్రావు, మారిశెట్టి శంకరరావు, సాలాపు నాయుడు, విల్లూరి రమణబాబు, శరగడం నాగేశ్వరరావు, దాడి వేణు, సారిపల్లి శ్రీను, బర్నికాన శ్రీను, బుద్ధ భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్మికుల మానవహారం



డుంబ్రిగుడ మేజర్ న్యూస్:- సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి కార్మికులు చేపడుతున్న సమ్మె 9వ రోజుకు చేరుకుంది .ఈ సందర్భంగా స్థానిక మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ జంక్షన్ వద్ద అంగన్వాడి కార్మికులు భారీ మానవహారం నిర్వహించారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కే కొండమ్మ, సత్యవతి, జి పవిత్ర, మీనా, బుజ్జి అంగన్వాడి కార్మికులు, హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమ్మె..



**డుంబ్రిగుడ డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:-** సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు చేపడుతున్న సమ్మె మండలంలో కొనసాగుతుంది. ఈనెల 16 నుంచి 19 వరకు పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు. 20 నుంచి విధులు బహిష్కరించి సమ్మెలోకి దిగి జిల్లా కేంద్రంలో ఆందోళనలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు సమ్మె కొనసాగిస్తుండడంతో గురువారం మల్ల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో సీఆర్పీలు లేక ఖాళీగా కుర్చీలు దర్శనమిస్తూ బోసిపోయింది. సి ఆర్ పి లు విధుల్లో లేకపోవడంతో విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించే పలు పనులు నిలిచిపోతున్నాయంటూ పలువురు ఉపాధ్యాయులు అంటున్నారు.

## ఘనంగా అనకాపల్లిలో సిఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అనకాపల్లి, డిసెంబర్ 21 మేజర్‌న్యూస్:**అనకాపల్లి రింగ్ రోడ్డు లోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత వైసీపీ రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొడ్డేడ లక్ష్మీ నరసింహారావు, నూకాంబిక అమ్మవారి ఆలయం ఛైర్మన్ కొణతాల మురళీకృష్ణ, సీనియర్ జర్నలిస్టు కొయిలాడ శేఖర్, వైసీపీ నాయకులు జాజుల రమేష్ తదితరులు రక్తదాన శిబిరం లో పాల్గొన్నారు. అనంతరం సిఎం జగన్మోహన్రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా అభిమానులు ఏర్పాటు చేసిన పెద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. హేపీ బర్త్ డే సిఎం జగన్మోహన్రెడ్డి అంటూ అభిమానులు కేరింతలు కొట్టారు. తదనంతరం పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. అంతకుముందు ఏర్పాటైన సభలో ఏపిఐడబ్యూఎ ఛైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, వైసిపి రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొడ్డేడ లక్ష్మీ నరసింహారావు, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ విష్ణుమూర్తి, పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, నూకాంబిక అమ్మవారి ఆలయ ఛైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఎంపిపి గొర్లి సూరిబాబు తదితరులు ప్రసంగించారు సంక్షేమ సారథి సిఎం జగన్మోహన్రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. విద్యా వైద్యానికి పెద్ద పీట వేసిన జగన్మోహన్రెడ్డి పాలన అందరూ కోరుకుంటున్నారని వారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలనను చేరువ చేసిన ఘనత సిఎం జగన్మోహన్రెడ్డి దేనని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అదేశాలు మేర ఇంత పెద్ద ఎత్తున ఇక్కడ సిఎం జగన్మోహన్రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు మందపాటి సునీత, జాజుల ప్రసన్న లక్ష్మీ, ఎన్టీఆర్ హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ రాంమూర్తి,వైసీపీ నాయకులు సూరిశెట్టి రమణ అప్పారావు, రత్నకుమారి, కోరుకొండ రాఘవ, మలసాల రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## మల్లవరంలో జగన్ పుట్టినరోజు వేడుకలు



అచ్యుతాపురం డిసెంబర్ 21 మెజర్ న్యూస్..మండలంలో మల్లవరం పంచాయతీలో నరేంద్రపురం గ్రామ ప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా .సర్పంచ్ పిన్నమ్మరాజు వాసు చేతుల మీదగా.కేకు కట్ చేయడం జరిగినది జగన్మోహన్ రెడ్డి గారు మన రాష్ట్రంలో అనేకమైన సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేయడం జరిగినది ఈ సందర్భంగా ప్రజలకు మరొక్కసారి గుర్తు చేయడం జరిగినది గ్రామములో బాణాసంచాలతో జన్మదిన వేడుకలు జరిగినయి. మల్లవరం పంచాయతీ అధ్యక్షులు.చందక శివ పిన్నమ్మ రాజు రామరాజు మండల యూత్ లీడర్. చందక బాబ్జి వైయస్సార్ పార్టీ నాయకులు.పందల శ్రీనివాసరావు . ఎస్.

కాశీనాయుడు భీముని నాగేశ్వరరావు రావి వెంకట మల్లవరం వైయస్సార్ పార్టీ నాయకుడు. బత్తిన పెద రమణ . బత్తిన చిన్న రమణ. చౌడపల్లి రమణ మట్ట నాగేష్ వీఆర్పి రాజ్ యాదవుల సంఘం ప్రెసిడెంట్ నూకరాజు ఈ కార్యక్రమానికి గ్రామ వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పోటీలు



**అచ్యుతాపురం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:**..ఘనంగా మండల స్థాయి చెకుముకి సంబరాలు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ మండల స్థాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అచ్యుతాపురంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ ,ప్రైవేటు స్కూలు నుంచి 17 పాఠశాల నుంచి పాఠశాల స్థాయిలో గెలుపొందిన వారు తమ పాఠశాల తరఫున ఈ టెస్టులో పాల్గొన్నారు. మొదట గా చికుముకి టెస్టు పేపర్లను స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. పద్మావతి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. మండల స్థాయిలో ప్రైవేట్ పాఠశాల నుంచి శ్రీ భవాని విద్యానికేతను చెందిన యు. లాస్య, జి సహస్ర, ఎల్ గ్రీష్మ ప్రథమ స్థానం ప్రభుత్వ పాఠశాల నుంచి ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ అచ్యుతాపురం విద్యార్థునులుఎ. త్రివేణి,ఎల్ మేఘన,కె. మౌనిక విజేతలుగా నిలిచారు. మండల్ లెవెల్ విజేతలకు పాఠశాల స్థాయి విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షుడు మారిశెట్టి వెంకట అప్పారావు, ఆషాల ఏకైక పుత్రిక మారిశెట్టి మోక్షితమాన్వి పేరున బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి రామ్ కుమార్, ఉపాధ్యాయులు నానాజీ, వెంకటేశ్వరరావు, జీఎస్ ప్రకాష్ ధోని నూకరాజు, కుందల చిరంజీవి తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా సీఎం జన్మదిన వేడుకులు




నాతవరం మేజర్ న్యూస్. మండలం చమ్మచింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల 8వ తరగతి చదువుతున్నలి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ఈరోజు బై జ్యూస్ కంటెంట్ ఉన్న ట్యాబులను ప్రధానోపాధ్యాయులు కాసేపు శివప్రసాద్ ఆధ్వర్యంలో నాతవరం మండలం వైస్ ఎంపీపీ మైనం శ్రీ నాగ గోపి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోవైస్ ఎంపీపీ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థులకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అమ్మఒడి విద్యా కానుక, విద్యా దీవెన, నాడు-నేడు, ఉన్నాయని, ఈ ట్యాబులను ఉపయోగించుకుని విద్యార్థులు బాగా చదువకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెలగడ కొండబాబు ,ఉప సర్పంచ్ దివాణం, మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ, అంబటి నూకరాజు వైసిపి నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు

## రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

### - ఎం. అలమండలో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు



- దేవరాపల్లి, డిసెంబర్ 21 (మేజర్ న్యూస్) : రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్ పాలనలోనే సాధ్యమని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. సీఎం జగన్ జన్మదిన వేడుకలు మండలంలోని ఎం. అలమండ గ్రామంలో సర్పంచ్ దాడి జగన్, మాజీ సర్పంచ్ పోతల లక్ష్మీ శంకర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని జగన్ జన్మదిన కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ధైర్యంగా ఉండేలా ఆరోగ్యశ్రీ ద్వారా 25 లక్షల వరకు వైద్యం చేయించుకునే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కల్పించారన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికులకు పండ్లు, స్వీట్లు అందించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రి సత్యం,వైస్ ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, వైసిపి మండల అధ్యక్షులు బూరె బాబురావు, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు రొంగలి నారాయణమ్మ, ఎంపీటీసీ పోతల వెంకటరావు, పార్థసారథి,ఊరోకుల అప్పారావు, బండారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రేమ స్వరూపి మినిస్ట్రీస్.



పాయకరావుపేట డిసెంబర్ 21 మేజర్ న్యూస్.పాయకరావుపేట మండలం శ్రీ రాంపురం గ్రామంలో ఉన్న ప్రేమ స్వరూపి మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నక్కపల్లి మండలం చీడిక గ్రామంలో వందమంది గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు.అదే గ్రామానికి చెందిన ఏడు నిరుపేద కుటుంబాలకు సుమారు 2000 రూపాయలు విలువ గల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చీడిక గ్రామ ప్రజలు ప్రేమ స్వరూపి మినిస్ట్రీస్ ట్రస్ట్ ను ప్రత్యేకంగా అభినందించారు.

17 సూర్య

# అనకాపల్లి-అల్లూరి

## ఘనంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అచ్యుతాపురం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండలంలో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా అచ్చుతాపురం మండలం పార్టీకార్యాలయం నందు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డిసిసిబి ఛైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) పాల్గొని కేక్ కటింగ్ చేశారు ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం మండలం ప్రజాప్రతినిధులు నాయకులు మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు దేశం శెట్టి శంకర్ రావు, మండల ఎమ్ పి పి కోన సంధ్య బుజ్జి, జెడ్ పి టి సి లు లాలం రాంబాబు, నర్మల కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, సర్పంచులు పిన్నమమరాజు వాసు రాజు, కుంద్రపు విమల నాయుడు, కుంద్రపు సత్యారావు, రమేష్ రాజు,గండిపోయిన బాపు వెంకట్,పీలా నరసింగరావు , మోటూరి సంజీవ్,పంచదార్ల పైడిరాజు,బలిరెడ్డిశ్రీను,చేపల వెంకటరమణ , దొడ్డి కృష్ణ, ఎమ్ పి టి సి లు లాలం శ్రీను, లాలం శ్రీను,రావి శోభన్ బాబు, శనివాడ జువ్వల నాయుడు, ప్రసాద్,పల్లి శేషగిరి,కోమ్మోజి ఈశ్వరరావు, తేటకాల శ్రీను వాసరావు,అడగర్ల దేముడు, చిన్ని శ్రీను, చిన్ని గోవిందా,ప్రగడ ప్రకాష్,మరుపురెడ్డి శ్రీను,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ధనుర్మాసం సందర్భంగా మేలుకొలుపు




అచ్యుతాపురం, డిసెంబర్ 21 మేజర్‌న్యూస్:సమరసతా సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ధనుర్మాసం ప్రారంభం నుండి మేలుకొలుపు లు ప్రారంభించారు.ఈ రోజు తుప్పుతూరులో యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు పాల్గొన్నారు. ఈ ధనుర్మాసం మహా విష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసమని ధనుర్మాసమంతా విష్ణు పారాయణాలతో దేవాలయాలు మారుమోగుతాయిమార్గశిరం ఈ మాసంలోనే ధనుర్మాసం జరుగుతుంది... మాసాలలో మార్గశిరాన్ని నేనే అని విష్ణుమూర్తి స్వయంగా చెప్పుకున్నారంటే ఈ మాసానికి వున్న విశిష్టత అర్థమవుతుంది.మార్గశిరం అంటే మార్గాల్లో శ్రేష్టమైనదని అర్థం. తెలుగు సంస్కృతిలో ధనుర్మాసం ఒక భాగమని,తిరుమలలో సుప్రభాతం బదులు తిరుప్పావై పఠిస్తారంటే ఈ మాసానికి ఎంత పవిత్రత ఉందో తెలుసుకోవచ్చని అన్నారు.పెదపాటి రమణారావు, దేశం శెట్టి కృష్ణవేణి ,పెదపాటి ధనంజయ్, రెడ్డి దేవుడు తదితరులు పాల్గొన్నారు

## సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడి తీరుతాం-

### - 10వ రోజు కొనసాగిన అంగన్వాడీల నిరసన



చోడవరం, డిసెంబర్ 21, మేజర్ న్యూస్- ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యేంతవరకు ప్రభుత్వం పైన మా పోరాటం కొనసాగిస్తామని, అంతవరకు తమ పోరాటం ఆగదని అంగన్వాడీ వర్కర్లు పునరుద్ఘాటించారు. చోడవరం పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం గేటు వద్ద అంగన్వాడీలు నిర్వహిస్తున్న నిరసన దీక్ష గురువారంతో10వ రోజుకు చేరింది. వీరికి మద్దతుగా సిఐటియు అనకాపల్లి జిల్లా కార్యదర్శి జీ వరలక్ష్మి, గ్రామ రెవెన్యూ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల శ్రీరామ్ మూర్తి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీల సమస్యలు, న్యాయమైన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చోడవరం వెంకన్నపాలెం గవరవరం సెక్టార్లకు చెందిన యూనియన్ లీడర్లు బి ఎస్ కాంతం, ఎమ్మెస్ కాంతం, కొండమ్మ, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగుల 10వరోజుకి చేరిన ర్యాలీ




అచ్యుతాపురం డిసెంబర్ 21 మేజర్ న్యూస్..అంగన్వాడి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని పదవరోజు అచ్చుతాపురం మండలం ఎమ్మార్వో ఆఫీస్ నుంచి రాలిగా నాలుగు రోడ్లు జంక్షన్ లో మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియూ ప్రజా సంఘాల కన్వీనర్ కె సోమునాయుడు మాట్లాడుత అంగన్వాడీలకు వేతనాల పెంపు, గ్రాడ్యుటి అమలు కోసం పిల్లలు ,గర్భిణీ, బాలింతలకు మెరుగైన సేవలు నిధులు పెంపు కోసం గత 10 రోజులుగా అంగన్వాడి టీచర్లు ఆయాలు మినీలు నిరవధిక సమ్మె చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొండిగా ఉందని ఐసిడిఎస్ కు బడ్జెట్లో నిధులు పెంచాలని అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయాలని గత నాలుగు సంవత్సరాలుగా మంత్రులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగిన పరిష్కారం చేయలేదు శాంతియుతంగా దశలవారీ అ%శీ%దోళన చేసిన ప్రభుత్వ స్పందించలేదు తప్పనిసరి పరిస్థితుల్లో అంగన్వాడి సెంటర్ మూసివేసి సమ్మెలోకి వెళ్లడానికి కారణం ప్రభుత్వం నిర్లక్ష్యమే సమస్యను పరిష్కారం చేయకుండా అంగన్వాడీలపై బెదిరింపులో దిగి అంగన్వాడి సెంటర్లను బలవంతంగా తాళాలు పగలగొట్టి ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వమే ధ్వంసం చేస్తున్నది జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు తెలంగాణ కంటే వెయ్యి అదనంగా ఇస్తామని అమలు చేయలేదు సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఖాతరు చేయలేదు నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిన కార్మికుల జీతాలు పెంచడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు అంగన్వాడి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని లేని పక్షంలో అంగన్వాడీ సమస్యలు పరిష్కార అయ్యేంతవరకు సమ్మె ఐక్యంగా నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగనవాడి యూనియన్ నాయకులు బి జయ ఎన్ వరలక్ష్మి పి నారాయణమ్మ ఆర్ సత్యవతి లక్ష్మీ రత్నం రమణమ్మ అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా బై జ్యూస్ కంటెంట్‌తో

# కూడిన ట్యాబ్స్ పంపిణీ



బాడంగి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: మండలంలోని కోడూరు గ్రామంలో జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పిల్లలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదేశాలు మేరకు గురువారం ఎంపీపీ ప్రతినిధి తెంటు మధుసూధనరావు ఎంపిటిసి మరిపి శ్రీదేవి సర్పంచ్ ప్రతినిధి రెడ్డి కృష్ణ ఎంపీపీ భర్త భోగి సురేష్ చేతులు మీదుగా ఉచితంగా ట్యాబ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చదువుతున్న పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో మరియు రాష్ట్రంలో ఉన్న పిల్లలందరూ జీవితంలో ఉన్నత చదువులు చదివి వారి జీవితాలు ఉన్నతంగా అభివృద్ధి చెంది తద్వారా దేశం మరియు రాష్ట్రం అభ్యున్నతికి కృషి చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యొక్క ఆకాంక్ష అని అందుకే ఒక్కొక్క విద్యార్థికి32 వేల రూపాయల విలువైన ట్యాబ్ లను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 ఎంఈఓ 2 లక్ష్మణ దొర రాజేశ్వరి మరియు విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెరగాలి

- విద్యార్థుల ట్యాబల పంపిణీలో ఎంపీపీ కళ్యాణ వెల్లడి



పూసపాటిరేగ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచేందుకే జగన్ సర్కారు ట్యాబులను పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీపీ మహంతి కళ్యాణి అన్నారు. పూసపాటిరేగ జడ్పీ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు ట్యాబులు పంపిణీ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు బలివాడ శంకర్రావు ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మహంతి కళ్యాణి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి కార్పొరేట్ విద్యను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది అన్నారు. అందులో భాగంగా విద్యార్థులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ట్యాబులను అందించడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకుంటూ సాంకేతిక విద్యకు నాంది పలకాలంటూ స్పష్టం చేశారు. ట్యాబుల పంపిణీ కార్యక్రమం ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా జడ్పిటిసి సీతాలక్ష్మితో కలిసి ఎంపీపీ మహంతి కళ్యాణి భారీ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు రమేష్, చంటి రాజు, ఎంపీడీవో రాధిక, జనార్ధన రావు, సొసైటీ అధ్యక్షులు లక్ష్మణరావు, రామతీర్థం బోర్డు మెంబర్ త్రినాధరావు, సర్పంచులు సీతారాం, గణేష్, నాయకులు ఎల్లం నాయుడు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధరకే ధాన్యం అమ్ముకోవాలి

- ఆర్డీఓ హేమలత



పార్వతీపురం రూరల్, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే అమ్ముకోవాలని ఆర్డీఓ హేమలత అన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి యిబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తిచేయాలని ఆమె అధికారులకు సూచించారు. గురువారం డి.కె.పట్నం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేసారు. గోచెక్క గ్రామ రైతులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరకు అమ్ముకోవాలని తెలిపారు. ధాన్యం అమ్ముకొనుటకు యిబ్బందులు ఉంటే అధికారులకు తెలియజేయాలన్నారు. ధాన్యం సేకరణ కేంద్రంలో అవసరమైన గోనె సంచులు సిద్ధం చేసుకోవాలని అదికారులకు తెలిపారు. ధాన్యం సేకరణ కేంద్రం అధికారులు వివరాలు తెలియజేస్తూ ఈరోజు పశ్చిమగోదావరి (తణుకు) శ్రీరామకృష్ణ బాయిల్డ్ ఫ్లోర్ మరియు రైస్ మిల్లుకు 50 టన్నులు రవాణా అవుతోందని, ప్రభుత్వం అందించిన వాహనాలే కాకుండా మిల్లు యజమానులు కూడా వాహనాలను అందించడానికి ఆసక్తి చూపుతున్నారని, గోచెక్క గ్రామంలో వారంలోగా వరి కొనుగోలు,రవాణా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి అధికారులు, మండల వ్యవసాయ అధికారి, డీకే పట్నం గ్రామ వ్యవసాయ సహాయకుడు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రెడ్డి శాంతిని అడ్డుకొన్న అంగన్వాడీలు

- అంగన్వాడి కేంద్రాలు దౌర్జన్యం గా తెరిపించే హక్కు

- ఎవరిచ్చారని ఎమ్మెల్యేని నిలదీత



కొత్తూరు, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతిని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ కొత్తూరులో అడ్డుకొన్నారు. కొత్తూరు వైసీపీ నేతలు నిర్వహించిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పుట్టిన రోజు వేడుకలు ముగించుకొని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు లాప్ టాప్ లు పంపిణీ కార్యక్రమానికి వెళ్తుండగా ఎమ్మెల్యే వాహనం అడ్డుకొని అంగన్వాడీలు కారుముందు బైటయించా రు.తమ సమస్యలు పరిష్కారనికి పదిరోజులు నుండి సమ్మెచేస్తున్న ప్రభుత్వం మొండివైఖరి అవలంభిస్తోందని ఎమ్మెల్యే ని నిలదీసి ప్రశ్నించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ జగనన్న రాష్ట్రం లో అన్ని వర్గాల ప్రజల కు న్యాయం చేస్తున్నాడని మీకు కూడా న్యాయం చేస్తారని ఆమె అన్నారు. ప్రజా ప్రతినిధులు గా మీరు కూడ స్పందించడం లేదని అంగన్వాడీలు నీలదీశారు. మా అంగన్వాడీ కేంద్రాల తాలాలు బలవంతంగా పగులగొట్టే హక్కు మీకు, కలెక్టర్ కు ఎవరిచ్చారని, మీ నియోజక వర్గం లో పలు కేంద్రాల తాలాలు పగుల గోడుతున్న ఎమ్మెల్యే గా మీరు పట్టించు కోవడం లేదని ఎమ్మెల్యే ని నిలదీసి ప్రశ్నించారు. ఎమ్మెల్యే అడ్డగింత సమయంలో పోలీస్ యంత్రం ఉన్నా ఊహించని సంఘటన చోటు చేసుకొంది. అన్ని సమస్యలు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పరిష్కరిస్తారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి చెప్పడం తో అంగన్వాడీలు శాంతించడం తో సమస్య సద్దుమనిగింది.

# టిడిపి, జనసేన పార్టీలదే అధికారం

- వైసీపీ నేతలకు చెమటలు పట్టించిన యువగళం విజయ యాత్ర

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున



చీపురుపల్లి, డిసెంబర్ 21, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం – నవశకం ముగింపు సభ కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతమై ఒక నూతన అధ్యాయం సృష్టించిందని జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. సభ విజయవంతం కావడంతో వైసీపీ నాయకులకు చెమటలు పడుతున్నాయన్నారు. గురువారం స్థానిక విలేకరుల తో ఆయన మాట్లాడారు. సభను విజయవంతం చేసిన టీడీపీ– జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. పాదయాత్రలో తన అనుభవాలను, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, అధికారంలోకి వచ్చాక తాము ఏమేం చేయబోతున్నామో లోకేష్ వివరించారని చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు వచ్చి తమ నేతను ఆశీర్వదించారని, నూతన ఉత్సాహంతో సభ నుంచి వెనుదిరిగారని తెలిపారు. తెలుగుదేశం, జనసేన పార్టీలు సంయుక్తంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యడం ఖాయమని స్పష్టం చేశారు. యువగళం సభ విజయవంతం కావడంతో కొంతమంది వైకాపా నాయకులు అక్కసుతో అర్థం లేని మాటలు ఆడుతున్నారని నాగార్జున విమర్శించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమని చెప్పుకొంటున్న వైకాపా నేతలు గత నాలుగున్నరేళ్లలో ఈ ప్రాంత రూపురేఖలేమైనా మార్చారా అని ప్రశ్నించారు. తోటపల్లి పరిస్థితి ఏమిటి, రూపాయి అయినా ఖర్చు పెట్టారా, నిర్వహణ పనులు చేశారా, కనీసం పూడికలు తీయించారా రైతాంగానికి వైకాపా చేసిన మేలు ఉందా, విశాఖకు కొత్తగా ప్రాజెక్టులు తెచ్చారా, శ్రీకాకుళం, విజయనగర జిల్లాలకు మీరు ప్రత్యేకంగా ఏమైనా చేశారా అంటూ ప్రశ్నించారు. విశాఖను ఆర్థిక రాజధానిగా చేయగలిగారా ఇవన్నీ వదిలేశారన్నారు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసేశారని ఎద్దేవా చేశారు. టీడీపీ – జనసేన ప్రభుత్వంతోనే రాష్ట్రంతోపాటు, ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సభపై బురదజల్లేందుకు ప్రయత్నించవద్దని, వైకాపా నేతలు ఏం చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని నాగార్జున అన్నారు.

# విద్యార్థులకు ట్యాబులు పంపిణీ



గజపతినగరం, డిసెంబరు 21, మేజర్‌న్యూస్: మండలంలోని గంగచొల్లపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక ,జడ్పిటిసి గార తౌడు చేతుల మీదుగా బైజుస్ కంటెంట్ తో కూడిన ట్యాబులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన%శీ% రోజున ట్యాబులు అందజేయడం ఆనందదాయకం అన్నారు .ప్రభుత్వం ఎంతో వ్యయంతో బై జ్యూస్ కంటెంట్ కూడిన ఈ ట్యాబ్ అందజేయడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు ఎస్ .విమలమ్మ ,సాయి చక్రధర్, ప్రధానోపాధ్యాయులు జి .కృష్ణమ నాయుడు, ఎంపిటిసి కనకల పైడన్న, పిఏసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, గౌరీ నాయుడు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కొత్త హీనతతో లేకుండా చూడాలి

- డాక్టర్ టి. జగన్మోహనరావు



పార్వతీపురం రూరల్, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: కిశోర బాలికల్లో రక్త హీనత నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన వైద్య సిబ్బందితో కలసి మండలంలోని ఎమ్మార్ నగరం ఉన్నత పాఠశాలలను గురువారం సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్యలు తెలిపిన కొంత మంది విద్యార్థులకు వైద్య సిబ్బందిచే హీమోగ్లోబిన్ రక్త పరీక్షలు జరిపి, అవసరమైన మందులు అందజేశారు.పర్యవేక్షణ చేయాలని, విద్యార్థుల సిక్ రిజిష్టర్ పక్కాగా నిర్వహించాలని హాస్టల్ వార్డెన్ కు సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు రక్తహీనత వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను విద్యార్థులకు వివరించారు.రక్త హీనత నివారణలో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, పౌష్టికాహారం ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు.చర్మ వ్యాదులు రాకుండా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరమని, నీరు ఎక్కువగా త్రాగాలని సూచించారు.శీతాకాలంలో ప్రబలే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.అనంతరం ఆయన కిచెన్,వాటి పరిసరాలను, ఆహార పదార్థాలను పరిశీలించారు. మూతలు ఉండేలా చూసుకోవాలని వంట సిబ్బంది ఎప్పటికప్పుడు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పుష్ప, హాస్టల్ వార్డెన్ కె. కూర్మమ్మ, ఏఎన్ఎం రామలక్ష్మి తదితరులు ఉన్నారు.

# పట్టణంలో మళ్లీ చైన్ స్నాచింగ్

- ఘటన స్థలం పరిశీలించిన సిఐ



పార్వతీపురం రూరల్, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: ప్రశాంతంగా ఉండే పట్టణంలో దొంగలు అక్కడక్కడ దొంగతనాలకుపాల్పడుతూ మహిళలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇటీవల పట్టణంలో సైన్స్ స్నాచింగ్ పాల్పడుతున్న వారిని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి మరవక ముందే అటువంటి సంఘటన మరల గురువారం చోటుచేసుకుంది. బైపాస్ కాలనీ ఆనుకొని ఉన్న అజయ్ నగర్కు చెందిన కృష్ణవేణి నుంచి సుమారు నాలుగు తులాలు ఉన్న బంగారు ఆభరణాలను పట్టపగలే దొంగలు అపరిచిపోయారు. రోడ్డుపై నడుస్తున్న మహిళల నుంచి బంగారాన్ని తెంపుకొని వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనస్థానానికి చేరుకొని సీసీ ఫుటేజ్ లను పరిశీలిస్తున్నారు. అలాగే ఘటన స్థలానికి కృష్ణారావు తన బృందంతో వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి బాధితురాలతో మాట్లాడారు.

ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం

# ఉంటేనే ప్రభుత్వ పథకాల విజయవంతం

- కొన్ని శాఖల అధికార సిబ్బందిపై బత్తివలస సర్పంచ్ ఆగ్రహం




పూసపాటిరేగ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలంటే ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం తప్పనిసరి అని కానీ కొన్ని శాఖల అధికార సిబ్బంది ప్రజా ప్రతినిధులకు తెలియకుండానే పథకాల నిర్వహణ అనహర్హులకు కేటాయిస్తున్నారు అంటూ సర్పంచ్ కొర్నాన వెంకటప్పుడు అధికారిక సమావేశంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. భారత్ వికసిత సంకల్ప యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల నిర్వహణ అవగాహన కార్యక్రమం మండలంలోని చిన్న బత్తివలస పంచాయతీలో గురువారం జరిగింది. ఈ అధికారిక సమావేశానికి వివిధ శాఖల అధికారుల హాజరై కేంద్ర ప్రభుత్వ అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సర్పంచ్ వెంకటప్పుడు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు గ్రామాల్లో సక్రమంగా అమలు కావాలంటే ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం తప్పనిసరి అని అన్నారు. కానీ కొన్ని శాఖలు మాత్రం ప్రజా ప్రతినిధులకు తెలియకుండానే పార్టీల పరంగా అధికార సిబ్బంది వ్యవహరించడం శ్వాసనియమన్నారు. వెలుగు ఆధ్వర్యంలో నిర్వహించే పలు ప్రభుత్వ పథకాలు వస్తున్నప్పటికీ అవి తన దృష్టికి రాకుండానే చాటుమాటుగా పథకాలను వేరే వారికి సిఫార్సు చేసి అలహర్వులకు కేటాయించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పథకాలు వచ్చేటప్పుడు ప్రజాప్రతినిధులకు చెప్పడమే కాకుండా వారి తీర్మానాల ద్వారా పథకాలు అర్హులకు కేటాయిస్తే బాగుంటుందన్న ఆశాభావాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వ పథకాల తీరుపై రిలీవలస పిహెచ్సి వైద్యాధికారి రాజ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడి నాగభూషణ్, బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ ప్రబంధుకులు శశిభూషణ్ ఆయా శాఖల ప్రగతిపై ప్రజలకు వివరించారు.

నేడు అరసాడలో గడప గడపకు

# మన ప్రభుత్వం కార్యక్రమం

- ఎంపిడివో శశిభూషణరావు



వంగర, డిసెంబరు 21, మేజర్ న్యూస్: నేడు శుక్రవారం నాడు ఉదయం 8 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం మండలంలో అరసాడ గ్రామ పంచాయతీలో నిర్వహించ నున్నట్లు ఎంపీడీఓ హెచ్. శశిభూషణరావు గురు వా రం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసమావేశం నకు అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక రాజాం శాసన సభ్యులు కంబాల. జోగులు, ఎం ఎల్ సీ విప్ పాలవలస .విక్రాంత్, విజ యనగరం పార్ల మెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్ లు, ఎంపీపీ ఉత్తరవల్లి .సురేష్ ముఖ ర్జీ,జెడ్పీటీసీ ప్రతినిధి కె.సుదర్శన రావు పాల్గొనున్నట్లు చెప్పారు.

# జగన్ పుట్టినరోజు వేడుకలు



చీపురుపల్లి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: పట్టణంలో ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో విజయనగరం పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్ పాల్గొని కేకే కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందిస్తూ, రాష్ట్ర ఉన్నత భవిష్యత్తు కోసం అభివృద్ధిని తన భుజస్కందాలపై వేసుకుని, దేశ చరిత్రలో ఎవరూ చేయని విధంగా, ఎవరూ ఊహించని విధంగా అసాధ్యాలను సుసాధ్యం చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం బాపూజీ వృద్ధాశ్రమంలో వృద్ధుల కు పండ్లు, రొట్టి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పిటిసి సభ్యురాలు వలిరెడ్డి శిరీష, మండల వైసీపీ అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జిల్లా పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, పతివాడ రాజారావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, నాయకులు అధికారుల శీను బాబు, రఘుమండ త్రినాథ, చందక గురు నాయుడు, బెల్లాన త్రినాథ, కంది అప్పారావు, కంది పాపి నాయుడు, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్ ఇప్పిలి సూర్య ప్రకాష్, నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ప్రభాత్ కుమార్, మొండేటి కిషోర్, బైరెడ్డి కామేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

- సీఎం చత్రపటానికి క్షీరాభిషేకం



పార్వతీపురం రూరల్, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: ఎప్పటినుంచో తమకు న్యాయం చేయాలంటూ కోర్టులు చుట్టూ తిరిగి చివరకు వైసీపీ ప్రభుత్వం లో కోర్టు తీర్పు రావడం వెనివెంటనే ముఖ్యమంత్రి తనకు ఉద్యోగాలు ఇవ్వడం జీవితంలో ప్రభుత్వానికి రుణపడి ఉంటామని 98 డిఎస్సి అభ్యర్థులు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా 1998లో డీఎస్సీలో ఉద్యోగం సాధించిన వారు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం చేసిన మేలును కొనియాడారు. జగన్ ప్రభుత్వం వల్లే తమకు తక్షణ న్యాయం జరిగిందని ఎప్పటినుంచో ఎదురుచూసి చూసి చివరకు నిరాశలో ఉన్న మాకు ఉద్యోగాలు కల్పించడం మర్చిపోలేని సంఘటనగా ఎమ్మెల్యేతో పాలుపంచుకున్నారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ఆ సంఘ నాయకులతో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

# చెవిలో పువ్వుతో అంగన్వాడీ కార్మికులు నిరసన



బాడంగి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: బాడంగి అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో గల బాడంగి తెర్లాం మండలాల అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ అంతా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని కోరుతూ గురువారం బాడంగి మెయిన్ రోడ్డు పై అంగన్వాడీ కార్మికుల నిరసన సమ్మె శిబిరంలో అంగన్వాడీలంతా చెవిలో పువ్వు పెట్టుకొని వినోత్తనిరసన తెలిపారు ఈ సందర్భంగా ఈ శిబిరమునకు మద్దతు తెలపడానికి వచ్చిన జిల్లా ఐద్వా ప్రధాన కార్యదర్శి రమణమ్మ సిఐటియు నాయకులుఎ సురేష్ బాడంగి మండలం అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు సిహెచ్ రమణమ్మ తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర చేసేటప్పుడు అంగన్వాడి కార్మికులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను మరిచిపోయి అంగన్వాడీలందరికీ చెవిలో పువ్వు పెట్టారని వారు విమర్శించారు ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలు కు క్రమేపిని పని భారమును పెంచిందని కానీ పనికి తగ్గ వేతనమును ఇవ్వడం లేదని రోజురోజుకు అన్ని రకాల వస్తువుల ధరలు నింగినంటుతున్నాయని ప్రభుత్వం ఇచ్చే జీతంతో కుటుంబ పోషణ పిల్లలు వివాహాలు విద్యా వైద్యం తదితర ఖర్చులు భారం అవుతున్నాయని కావున ప్రభుత్వం తక్షణం స్పందించి కనీస వేతనం 26 వేల రూపాయిలు కు పెంచాలని జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని గ్రాడ్యుటి కల్పించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అంగన్వాడీ కార్యకర్తలకు వర్తింపజేయాలని తదితర అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లన్నీ ప్రభుత్వం పరిష్కారం చేయాలని వారంతా డిమాండ్ చేశారు న్యాయమైన అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్లన్నీ ప్రభుత్వం పరిష్కారం చేసేంతవరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని వారు విలేకరులకు తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటు రైతు సంఘం నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసి ఎమ్మెల్యే



కొత్తూరు, డిసెంబరు 21, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పుట్టినరో జు సందర్భంగా కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎనిమిదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు లాబ్ టాబ్ లు ఎమ్మెల్యే రెడ్డి శాంతి పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి పేదరికం అడ్డు రాకుడద నని ఉద్దేశ్యంతో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు ఉపయోగించు కొని ఉన్నత శిఖరాలకు వెళ్లా లని కోరారు. ప్రతీ విద్యార్థి విజయ వంతం లక్ష్యాన్ని చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాం క్షించారు. అంతకు ముందు కొత్తూరు నాలుగు రోడ్లు కూడలి నివగాం రోడ్ వైసీపీ నేతలు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జగనన్న పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కొత్తూరు కోపరేటివ్ చైర్మన్ సి హెచ్ సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, గండివలస ఆనందరావు, యల్ తిరుపతి రావు, ఉన్నత పాఠశాల కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేణి, బూర్లె శ్రీనివాసరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై గోవిందరావు, మండల విద్యాశాఖాధికారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను

# అందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం



రామభద్రపురం,డిసెంబర్ 21, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విద్యర్థు లు నాణ్యమైన విద్య అదిచడం మే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యము హని యమల్య శంబంగి చిన అప్పలనాయుడు అన్నారు. గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎనిమిదవ తరగతి చదివే విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు కింద పాఠశాలలను కోట్లాది రూపాయలతో రూపులేఖలు దిద్దిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. జగనన్న గోరుముద్ద, అమ్మఒడి, పాఠ్యపుస్తకాలు బెల్టు షూ ప్రతి విద్యార్థికి అందజేశారన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో, పలు సదుపాయాలు కలుగజేసి నాణ్యమైన విద్యను అందించుటకు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతుందన్నారు. 50 లక్షల రూపాయలు విలువ గల 152 మంది విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ ట్యాబులతోపాఠ్యాంశాలను సులభముగా అర్థమయ్యే రీతిగా విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. మండల విద్యాశాఖ అధికారిఎ. తిరుమలప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పరంగా వచ్చే రాయితీలను సద్విని చేసుకొని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సాహముతో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు కే.కామేశ్వర రావుమాట్లాడుతూ పాఠశాలను నాడు నేడు కింద పలు రూపు రేఖలు దిద్దుకున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో రంగాలుగా అవసర నిమిత్తం నిధులు వెచ్చించి క్రీడల్లో, ఉన్నత స్థాయి చదువుల్లో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. డిప్యూటీ డీఈవో బ్రహ్మాజీ మాట్లాడుతూ ఈ పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించి శతశాతం, ఉత్తీర్ణత సాధించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యపై ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జడ్పిటిసి అప్పికొండ సరస్వతి, వైసిపి నాయకురాలు సామంతుల నిర్మల, వైసీపీ నియోజవర్గం సమన్వయకర్త చింతల సింహాచలం నాయుడు, విద్యా కమిటీ చైర్మన్ మామిడి రామకృష్ణ, ఉప విద్యా కమిటీ చైర్మన్ రొంగలి భారతి, గృహ సారథులు, పత్తి గుల ఏకనాథం, నాగిరెడ్డి కామేశ్వరరావు, వైసీపీ నాయకులు కనిమేరక అప్పారావు, దర్రు పైడ్రాజు, ఉపాధ్యాయులు కిలపర్తి దాలినాయుడు, మురళీధర్ రావు, అప్పారావు, నాగభూషణరావు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 35వ వార్డులో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

**- ఎమ్మెల్యే "వాసుపల్లి" చేతుల మీదగా పేదలకు చీరలు పంపిణీ**



విశాఖపట్నం, డిసెంబర్ 21 మేజర్‌న్యూస్:35 వ వార్డు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలుపన కనకారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై భారీ కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత నిధులతో సుమారు 500 మంది మహిళలకు చీరాల పంపిణీ చేయడం సామాన్య విషయం కాదన్నారు. ఇటువంటి కోట్లాదిమంది అభిమానుల్లున్న ఏకైక పార్టీ వైసీపీ మాత్రమే అన్నారు. వైసిపి పార్టీ బలోపేతానికి అలుపన కనకారెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. తప్పకుండా భవిష్యత్తులో ఇటువంటి నాయకులకు వైసిపి ప్రభుత్వం మంచి గుర్తింపు నిచ్చేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పెద్దలు వైవి సుబ్బారెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. అలుపన కనకా రెడ్డి మాట్లాడుతూ పేదల పెన్నిధి, నిత్యం ప్రజల్లో ఉండి దక్షిణ ప్రజలకు కుటుంబ సభ్యుడిలా ఆదుకుంటున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ని అఖండ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గిఫ్టుగా 175 నియోజకవర్గాలకు గాను 175 సీట్లు వైసిపి గెలుచుకునే విధంగా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సిటీ సెక్రెటరీ, అబ్బిరెడ్డి, ఆది విష్ణు రెడ్డి, వార్డు సీనియర్ నాయకులు,204 కన్వీనర్, వాసర్ల సుబ్రహ్మణ్యం (బుజ్జి )209 కన్వీనర్, రంగాల రవి కుమార్, కే గంగాధర్ ,బత్తుల రాము, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ధర్మకర్త, పోలవరపు రమణమ్మ, గరుడాజగన్నాయుకుల సత్రం బోర్డు మెంబర్, నగేష్, సూరీడమ్మ, పిల్లి కనకమ్మ, పిట్ట శ్రీనివాస్ రెడ్డి, అలుపన సంతోష్ కుమార్ రెడ్డి, పిల్లి వినోద్, చందక శివ, శేఖర్, దుర్గాప్రసాద్, కార్యకర్తలు, గృహ సార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ వార్డులో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**- పేదలకు అన్నదానం, వస్త్ర దానం చేసిన నగర మేయర్**



ఆరిలోవ, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ : పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం, వస్త్ర దానం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనడం ఎంతో సంతోషమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె 11 వ వార్డు, ఆరిలోవలోని అమ్మానాన్న సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానముతో పాటు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానముతో పాటు వస్త్ర దానం చేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అటువంటి ముఖ్యమంత్రి దీర్ఘకాలంగా ముఖ్యమంత్రిగా ఉండేలా చూడాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ నాన్న వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలమంచిలి రమణ, వైయస్సార్సీపి పార్టీ నాయకులు మోహన్ రావు, 11వ వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 13 వ వార్డులో ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఆరిలోవ, డిసెంబర్ 21, మెజర్ న్యూస్ :జీవిఎంసి, 13వ వార్డులో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎస్. కె. ఎం.ఎల్ నగర్, సచివాలయం-7 వద్ద కేక్ కటింగ్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం శంకర్ ఫౌండేషన్ సహకారంతో 175 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అందులో 16 మందికి కంటి ఆపరేషన్లు చేయుటకు తీసుకెళ్లడం జరిగింది. న్యూ లైఫ్ బ్లడ్ క్యాంప్ నేతృత్యంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అభిమానులు,కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఎస్సీ సెల్ ఇంచార్జ్ గూడపాటి విక్టర్ , మాజీ బీసీ సెల్ నగర మహిళా అధ్యక్షురాలు సత్యాల సాగరిక వెంకట్, సీనియర్ నాయకులు పారిపిల్లి రామారావు, కాకర గోవింద్, వెంకట్, సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# సెబి, బిఎస్ఇతో విశాఖలో ఇన్వెస్టర్స్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎన్ఎస్ఇ

విశాఖపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సెక్యూరిటీస్ మార్కెట్ ఇన్వెస్టర్ల అవసరాలను తీర్చడానికి, సెబితో పాటుగా స్టాక్ ఎక్స్ఛేంజీలు ఎన్ఎస్ఇ, బిఎస్ఇలతో కలిసి వైజాగ్ (విశాఖపట్నం)లో 'ఇన్వెస్టర్ సర్వీస్ సెంటర్'ని స్థాపించాయి. ఎన్ఎస్ఇ నిర్వహించే పెట్టుబడిదారుల సేవా కేంద్రాన్ని సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. వి. మురళీ ధర్ రావు డిసెంబర్ 20, 2023న ఎన్ఎస్ఇ యొక్క లిస్టింగ్, ఇన్వెస్టర్ కంప్లయిన్స్ చీఫ్ రెగ్యులేటరీ ఆఫీసర్ అంకిత్ శర్మ, రీజనల్ రెగ్యులేటరీ సంతోష్ మోహన్ దాస్ సమక్షంలో ప్రారంభించారు. ఎన్ఎస్ఇ హెడ్ (దక్షిణం) సెబీ, ఎన్ఎస్ఇ నుండి ఇతర అధికారులు పాల్గొన్నారు. పెట్టుబడిదారుల సేవా కేంద్రం సెక్యూరిటీల మార్కెట్‌లో లిస్టెడ్ కార్పొరేట్ సంస్థలు, ఇతర నమోదిత మధ్యవర్తులపై పెట్టుబడిదారుల ఫిర్యాదుల పరిష్కారాన్ని సులభతరం చేస్తుంది. రాష్ట్రంలో పెట్టుబడిదారుల అవగాహన కార్యక్రమాల నిర్వహణను సులభతరం చేస్తుంది. పెట్టుబడిదారుల సేవల కోసం సింగిల్ విండో కాంటాక్ట్‌గా కింది చిరునామాలో ఉన్న ఇన్వెస్టర్ సర్వీస్ సెంటర్ సేవలను పెట్టుబడిదారులు ఉపయోగించుకోవచ్చు. వివరాలకు దేవి ప్రసాద్ చల్లా టెలిఫోన్ నెంబర్ : 8655648311 సంప్రదించాలని పేర్కొంది.

# ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి విశాఖలో ఘన స్వాగతం

విశాఖపట్నం, డిసెంబర్ 21 మేజర్‌న్యూస్:అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో నిర్వహించిన ట్యాబ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం ఉదయం 10:18 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర మంత్రులు, అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.ఎయిర్ పోర్ట్ వద్ద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, బి.వి. సత్యవతి, నగర పోలీస్ కమిషనర్ డా. ఎ. రవి శంకర్, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, డీసీసీబీ ఛైర్మన్ కోలా గురువులు, శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల నాగిరెడ్డి, అదీపరాజ్, గొల్ల బాబూరావు, యు.వి. రమణమూర్తి రాజు, నెడ్ క్యాప్ మాజీ ఛైర్మన్ కేకే రాజు, డీసీపీ ఆనంద్ రెడ్డి, సింహాచలం ఈవో శ్రీనివాసమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా నేతలు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం విమానాశ్రయం నుంచి 10.38 గంటలకు బయలుదేరి అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లికి ప్రత్యేక హెలికాప్టర్లో వెళ్లారు. ఆయన వెంట మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్ కూడా వెళ్లారు.











# ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

విశాఖపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:ఈజు 15వ వార్డు సింహాద్రిపురం లో మాజీ కార్పొరేటర్ 15వ వార్డు ఇంచార్జ్ రాష్ట్ర అదనపు కార్యదర్శి నడింపల్లి కృష్ణంరాజు ఆధ్వర్యంలో జనహృదయనేత పేదల పాలిట పెన్నిధి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ కోలాగురువులు పాల్గొని కేక్ కటింగ్ చేసి రాష్ట్రంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి గారు ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు, నడింపల్లి కృష్ణంరాజు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి గారి పుట్టినరోజు పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు పండుగ రోజు ఆయన ఇస్తున్న నవరత్నాల మరియు రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల, రాష్ట్రంలో పేద ప్రజలు ముఖ్యమంత్రి గారిని దేవునిలా కొనియాడుతున్నారని వివరిస్తూ వృద్ధులకు మహిళలకు బ్రెడ్ ఫ్రూట్స్ బిస్కెట్స్ పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ సీనియర్ నాయకులు సూరిశెట్టి సన్యాసిరావు వార్డ్ ఎస్సీ సెల్ కణితి మరియాదాస్, మహిళా నాయకురాలు అనకాపల్లి రవణమ్మ అనకాపల్లి రాజేష్ పెద్ది రెడ్ల నూకరాజు మారడబుడి వేలంగాని స్వర్ణ మరియు పెద్ద ఎత్తున వృద్ధులు మహిళలు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# 10 వ వార్డు లో ఘనంగా జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఆరిలోవ, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :జీవీఎంసీ 10 వ వార్డు రవీంద్ర నగర్ లాస్ట్ బస్ స్టాప్ శ్రీ జయ ఫంక్షన్ హాల్ లో మాజీ కార్పొరేటర్ జగుపిల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు ముందుగా సీఎం జగన్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి భారీ కేకును కట్ చేసి వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, బిఎల్ఎ లు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల కవలలకు చికిత్సతో నయం చేసిన కిమ్స్ కడల్స్ వైజాగ్ వైద్యులు



విశాఖపట్నం,డిసెంబర్ 21,మేజర్ న్యూస్,: గర్భంలో కవలలు ఉన్నప్పుడు సాధారణ ప్రసవాలు జరగడమే కష్టం. అలాంటిది ఏడో నెలలోనే కవల పిల్లలిద్దరూ సాధారణ ప్రసవంలో పుట్టి, తక్కువ రోజుల చికిత్సతోనే పూర్తిగా నయమైన సందర్భమిదని విశాఖపట్నంలోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రి వైద్యులు ఈ ఘనత సాధించారని మీడియా ప్రతినిధి తెలిపారు ఇందుకు సంబంధించిన వివరాలను కిమ్స్ కడల్స్ వైజాగ్ ఆస్పత్రికి చెందిన చీఫ్ నియోనాటాలజిస్టు, నియోనాటాలజీ విభాగాధిపతి డాక్టర్ నిఖిల్ తెన్నేటి, గైనకాలజిస్ట్ డా. శిల్పారెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే...పిల్లలిద్దరిలోనూ మొదటి శిశువు కేవలం 770 గ్రాముల బరువుతో పుట్టింది. శ్వాస సరిగ్గా అందకపోవడం, రక్తంలో చక్కెరశాతం అధికంగా ఉండటం, ముందుగానే పుట్టడం వల్ల ఏర్పడిన రక్తహీనత, మధ్యమధ్యలో ఊపిరి ఆడకపోవడం లాంటి సమస్యలు ఈ శిశువుకు ఉన్నాయి. రెండో శిశువు బరువు 940 గ్రాములు. దాదాపు ఇవే సమస్యలు ఈ శిశువుకు సైతం ఉన్నాయి. వీటికి సంబంధించిన సమగ్ర చికిత్సలు చేస్తూ, ఎప్పటికప్పుడు పిల్లల బరువు చూసుకుంటూ, వారికి కావల్సిన ఆహారం అందేలా చూసుకున్నామని . అయితే, అదృష్టవశాత్తు ఇలా నెలలు నిండకముందే పుట్టిన పిల్లల్లో కనిపించే తీవ్రమైన సమస్యలు.. అంటే పీవీఎల్, ఎన్ఈసీ, ఐవీహెచ్, బీపీడీ లాంటివి ఈ ఇద్దరిలో లేకపోవడం బాగా కలిసొచ్చిందన్నారు ఎన్ఈసీ.. లేదా నెక్రోటైజింగ్ ఎంటెరోకొలైటిస్ అనే సమస్య ఉంటే.. పేగుల్లో కణజాలాలు మరణిస్తాయని దీనివల్ల పేగుల్లో రంధ్రం పడి, బ్యాక్టీరియా లీకవుతుందన్నారు . ఐవీహెచ్ ఉంటే మెదడులో అంతర్గత రక్తస్రావం సంభవించి తీవ్రమైన సమస్యకు కారణమవుతుందని బ్రాంకోపల్మనరీ డిస్‌ప్లేషియా (బీపీడీ) ఉంటే దీర్ఘకాలంపాటు శ్వాసకోశ సమస్యలు వస్తాయని పెరివెంట్రిక్యులర్ లుకోమలేషియా (పీవీఎల్) అనే సమస్య వస్తే మెదడులో ఉండే తెల్లటి కణజాలం మృదువుగా మారిపోతుందన్నారు మెదడు కణజాలానికి తగినంత రక్తసరఫరా లేకపోతే ఈ సమస్య వస్తుందని . నెలలు నిండని శిశువుల్లో ప్రధానంగా వచ్చే ఈ సమస్యలతో పాటు సెప్సిస్ కూడా లేకపోవడంతో ఒక శిశువును 54 రోజులు, మరో శిశువును 61 రోజులు మాత్రమే ఎన్ఐసీయూలో ఉంచి, ఇద్దరూ తగినంత బరువు పుంజుకునేవరకు అవసరమైన చికిత్సలు చేసి డిశ్చార్జి చేశామన్నారు ఎన్ఐసీయూలో ఇంకా డాక్టర్ సంతోష్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మనోజ్, కిమ్స్ కడల్స్ నర్సింగ్ బృందం పిల్లలిద్దరినీ కంటికి రెప్పలా కాపాడుకున్నారని ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ గైనకాలజిస్టు డాక్టర్ శిల్పారెడ్డి సాయంతో ఈ పిల్లలిద్దరూ సాధారణ ప్రసవంలోనే పుట్టడం విశేషం అని డాక్టర్ నిఖిల్ తెన్నేటి వివరించారు.

# ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, డిసెంబర్ 21 మేజర్‌న్యూస్:శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, 39వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జ్ కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో గురు వారం సాయంత్రం 39వ వార్డు పరిధి లక్ష్మీ టాకీస్ జంక్షన్ లో సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీఎం జగన్ జన్మదినోత్సవ కేక్ ను కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. అనంతరం శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, 39వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జ్ కొల్లి సింహాచలం చేతులు మీదుగా మహిళలకు పళ్ళు, చీరలను అందజేశారు. ముందుగా గురువారం ఉదయం బురుజుపేట, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆర్చి ఎదుట పులిహోరా ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్, వైసీపీ మండల(36, 37, 39వ వార్డులు) అధ్యక్షురాలు కొల్లి సింహాచలం, జేసీఎస్ (36, 37, 39వ వార్డులు) కన్వీనర్ సనపల రవీంద్ర చేతులు మీదుగా భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. 5వేలు మంది భక్తులకు అందజేసిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా సంస్కరణలు

**ట్యాబ్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున**

**స్థానిక కె.ఎన్.ఎం. బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి కార్యక్రమం**

**భాగస్వామ్యమైన దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు**

**లిజిల్లాలో ఎనిమిదో తరగతి చదువుతున్న 10,562 మంది విద్యార్థులకు ట్యాబ్ల అందజేత**



విశాఖపట్టణం, డిసెంబర్ 21 : విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిందని, తద్వారా ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. రైల్వే న్యూ కాలనీ పరిధిలోని కె.ఎన్.ఎం.(కమలా నెహ్రూ) బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ట్యాబ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు, ఆధునిక విషయాలను తెలుసుకునేందుకు ట్యాబ్లు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. మెరుగైన రీతిలో విద్యనందిస్తూ మౌలిక వసతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. పిల్లల చదువు తల్లిదండ్రులపై ఆర్థికపరమైన భారం చూపకుండా అమ్మ ఒడి పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని, తొమ్మిది రకాల వస్తువులతో కూడిన జగనన్న విద్యా కానుక, పోషక విలువలతో కూడిన మధ్యాహ్నం భోజన పథకం, బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్లు, ఇతర సదుపాయాలు కల్పిస్తోందని పేర్కొన్నారు. విద్యారంగ సంస్కరణల వల్ల విద్యలో నాణ్యత పెరిగిందని, పాఠశాలల రూపురేఖలు మారిపోయాయని చెప్పారు. పేదల పిల్లలు చదువుకు దూరం కాకుడూదనే సదాశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక నిధులతో, కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకొని విద్యార్థులు తమ ఆశయాలను నెరవేర్చుకోవాలని, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

రెండో విడతలో 10,562 మందికి ట్యాబ్లు

రెండో విడత కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎనిమిదో తరగతి చదువుతున్న 10,562 మందికి ట్యాబ్లు వచ్చాయని వాటిని ఈ నెలాఖరు నాటికి అందరికీ అందజేస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ తెలిపారు. బైజూస్ కంటెంట్ తో కూడిన ఒక్కో ట్యాబ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.32,088 కేటాయించిందని జిల్లాలో 10,562 ట్యాబ్లకు గాను రూ.33.89 కోట్లను వెచ్చించిందని పేర్కొన్నారు. రెండు విద్యా సంవత్సరాలకు కలిపి రూ.73.48 కోట్లు వెచ్చించినట్లు వివరించారు. అలాగే జిల్లాలో రెండు విడతల్లో కలిపి ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు 1206 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ పంపిణీ చేశామని తెలిపారు. అలాగే 498 పాఠశాలలకు రెండో విడతలో స్మార్ట్ టీవీలు అందజేసినట్లు డీఈవో వివరించారు.అనంతరం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, ఎస్.ఎస్.ఎ. ఏపీసీ శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ట్యాబ్లు అందజేశారు.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఆరిలోవ, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :నగర ప్రజలకు మౌలిక వసతులతో పాటు సంక్షేమ పథకాలు అందించడంలో జగనన్న ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె ఆరిలోవ 11వ వార్డు పరిధిలోని గాంధీనగర్ శ్రీరామ నగర్, కృష్ణానగర్ తదితర ప్రాంతాలలో సుమారు 1.24 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరం ఎంతో ప్రగతి సాధించిందని, నగర ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించడంలో వైయస్సార్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందనిఆరిలోవ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందని తెలిపారు.ఇప్పటికే ప్రజలకి మౌలిక వసతులైన సిసి రోడ్లు, కాలువలు, ఇతర పనుల నిర్మాణానికి సుమారు .1.24 కోట్ల రూపాయలు వెచ్చించామని తెలిపారు.విశాఖను సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, జీవీఎంసీ నిధులతో ప్రతి వార్డును ఒక మోడల్ వార్డుగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలో సంపూర్ణ మార్పు

### - ఎమ్మెల్యే జోగారావు



**పార్వతీపురం రూరల్, డిసెంబర్ 21, మేజర్న్యూస్:** గత ప్రభుత్వంతో పోలిస్తే నేటి జగన్ పాలలో ప్రభుత్వ విద్యలో సంపూర్ణ మార్పు కనిపిస్తుందని కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ బడులు సుందరంగా తీర్చబడ్డాయని ఎమ్మెల్యే జోగా రావు అన్నారు. ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న ట్యాబ్ల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. మండలంలోని నర్సిపురం ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ అధ్యక్షుల జరగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ట్యాబ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. రెండో దశలో సుమారు 60 మంది విద్యార్థులకు గాను ఈ ట్యాబ్లను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ కార్పొరేట్ గా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్య అందుతుం దని రానున్న రోజుల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటి నుంచే పరీక్షలకు సిద్ధం చేయాలని ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

# రాష్ట్ర దశ ...దిశ మార్చిన నాయకుడు

### - ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు
### - ప్రతి ఒక్క వర్గానికి సామాజిక న్యాయం..ఎమ్మెల్యే జోగారావు



**పార్వతీపురం రూరల్, డిసెంబర్ 21, మేజర్న్యూస్:** రాష్ట్రంలో ప్రతి ఒక్క వర్గాని కి సముచిత న్యాయం చేస్తూ ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి మార్గం చూపుతూ రాష్ట్రము యొక్క దశాదిశా మార్చిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఇటువంటి జన్మదినాలు ఇంకా ఎన్నో ఎన్నో జరుపుకొని జీవి తాంతం ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. గురువారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంచులు పాల్గొని ముగ్గుల పోటీ వేయగా యువకులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని వారి సత్తా చాటారు విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు అనంతరం జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారీ కేకు కట్ చేసి, బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం యొక్క దశ దిశ కేవలం జగన్ పాలన వల్లే మారిందని గతంలో మాదిరిగా ఎక్కడ చూసినా పేదలకు దోచుకోవడం ఈ ప్రభుత్వంలో లేదన్నారు. అవినీతితో కూరుకుపోయిన ఆంధ్ర రాష్ట్రాన్ని అవినీతి జాడ లేకుండా సుపరిపాలన అందిస్తున్న ఘనత జగన్ కే దక్కుతున్న అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేరుస్తూ ప్రతి ఇంటికి అన్నల, ఓ మేనమామల ,మనవల్ల ఉంటున్న ముఖ్యమంత్రి జగన్ అని తెలిపారు .ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ నాయకులతోపాటు నియోజకవర్గానికి చెందిన నేతలు కార్యకర్తలు హాజరయ్యారు.

# నిరుపేద రైతు బిడ్డకు ఏపీ ఎస్సై ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంక్



**తెర్లాం, డిసెంబర్ 21, మేజర్న్యూస్:** మట్టిలో మాణిక్యం అంటే ఇదొనేమో.. తల్లి తండ్రుల కల..అబ్బాయి పట్టుదల వెరసి ఈ విజయానికి దోహదపడినిందనే చెప్పాలి. ఇక వివరాల్లోకి వెళితే విజయనగరం జిల్లా తెర్లాం మండలం ఉద్దవోలు గ్రామానికి చెందిన యువకుడు తమ్మిరెడ్డి ధనుంజయ బుధవారం విడుదలైన ఎ పి ఎస్. ఐ .నాల్గవ ర్యాంకు సాధించాడు. ధనుంజయది నిరుపేద రైతు కుటుంభం. తండ్రి తమ్మిరెడ్డి గోవిందరావు 2021మృతి చెందగా...తల్లి కళావతి గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ వచ్చారు. 2019లో విశాఖలో బి.టెక్ పూర్తి చేసిన ధనుంజయ అవ్వాలన్న తన తండ్రి ఆశయ సాధన కోసం కృషిచేశాడు. కిందటి ఏ డా ది డిసెంబర్ లో ఎస్. ఎస్ .బి.లో జి . డి.ఉద్యోగా నికి ఎంపికయ్యాడు. జి.డి.ట్రైనింగ్లో వుండగానే ఎస్.ఐ.నోటిఫికేషన్ విడుదలైం ది.ఆ ఉద్యోగాన్ని వదిలి ఎస్. ఐ..జాబ్ కోసం తీవ్రంగా ప్రయత్నించాడు. దీనికో సం కాకినాడ లోని ఓ ప్రైవేట్ ఇనిస్టిట్యూట్ లో కోచింగ్ తీసుకున్నాడు. నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని. గా రాష్ట్ర స్థాయిలో నాల్గవ ర్యాంక్ సాధించటం పట్ల మట్టిలో మాణిక్యం అంటూ గ్రామస్తులు కీర్తిస్తున్నారు. తండ్రి ఆశయాన్ని సాధించినందుకు కుటుంబ సభ్యులు,స్నేహితులు బంధువులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో లో

# మండల స్థాయి చకుముఖి పోటీలు



**తెర్లాం, డిసెంబరు 21, మేజర్న్యూస్:** స్థానిక జెడ్ పి. ఉన్నత పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక అద్వేర్యంలో మండలంలో గల 10 ఉన్నత పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు కు ఈ పోటీలు ఏర్పాటు చేశారు. జన విజ్ఞాన వేదిక సభ్యులు చప్ప నాగేశ్వర రావు కను సన్ననాలలో జరిగిన ఈ పోటీలకు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో తె ర్లాం ఉన్నత పాఠశాల విద్యార్థులు కు ప్రథమ స్థానం దక్కించుకు న్నారు. వీరు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారు. విజేతలకు మండల విద్యా శాఖాధికారి జె. త్రినాథ రావు చేతుల మీదుగా బహుమతులు అందించారు.తె ర్లాం మండల యు.టి.ఎఫ్. వారి సహకారంతో జరిగిన ఈ చెకుముఖి పోటీలలో వీరితో పాటు ఎం. ఈ.వో.2 అర్. పాపా రావు తె ర్లాం ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రమేష్ యు.టి.ఎఫ్. ప్రధాన కార్యదర్శి జి. శంకర రావు జన విజ్ఞాన వేదిక సభ్యులు సి. హెచ్. నాగేశ్వర రావు వివిధ పాఠశాలల ఉపాధ్యాయ లు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ, జనసేనకు ప్రజాదరణ

# 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ'

**సారవకోట, డిసెంబర్ 21, మేజర్న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం లో రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు టీడీపీ జనసేన పార్టీలను ఆదరించి గెలిపిస్తారని సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ అన్నారు. భద్రి యూనిట్ గుమ్మపాడు పంచాయతీ గోపాలపురం గ్రామం'లో జరిగిన "బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమంలో ఆయ న స్థానిక నాయకులతో కలిసి పాల్గొని ప్రజలతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సైకో జగన్ పాలనతో విసిగిపోయారని, తాడేపల్లి మరియు స్థానిక ముఠా దోపిడీని గమనించారని, రాష్ట్ర దోపిడీకి పాల్పడుతున్న వైసీపీ నేతల అరాచ కాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సారవకోట మండల పరిధిలో అన్ని గ్రామాల్లో టీడీపీ జనసేన శ్రేణులను అక్కున చేర్చుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. గతంలో కంటే మిన్నగా రాష్ట్ర ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు చంద్రబాబు మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. యువగళం పాదయాత్రలో లోకేశ్ బాబు 226 రోజుల్లో 97 నియోజకవర్గలు 3132 కిలోమీటర్లు పాదయాత్ర'లో కోటిన్నర మంది రాష్ట్ర ప్రజలతో మమేకం కావడం ఒక రికార్డని కితాబునిచ్చారు. పాదయాత్రలో లోకేష్ బాబుని రాష్ట్ర ప్రజలు తమ సొంత బిడ్డలా ఆదరించారని పేర్కొనారు. నియోజకవర్గంలో టీడీపీకి ఆదరణ పెరిగిందనేందుకు ఇటీవల పార్టీలో చేరికలే కాకుండా రానున్న రోజుల్లో ఉధృతంగా చేరికలు ఉంటాయని అని పేర్కొన్నారు. టీడీపీ జనసేన కూటమి గెలుపు రాష్ట్రానికి అత్యంత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శిమ్మ వాసుదేవరావు,శిమ్మ భాస్కర్ కృష్ణ,రాము ఆనంద్, రాంబాబు తదితరులు పాల్గున్నారు.

# అన్ని రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**చీపురుపల్లి, డిసెంబర్ 21, మేజర్న్యూస్:** రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పెరిపి గ్రామంలో రూ. 1.41 కోట్లతో నిర్మించిన పాఠశాల నూతన భవనం, గొల్లలములగం గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం గురువారం ప్రారంభించారు. కాగా ఎనిమిదో తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ కలిగిన ట్యాబ్ల ను పంపిణీ చేసి విద్యార్థులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పిటిసి వలిరెడ్డి శిరీష, మండల నాయకులు ఇప్పిలి అనంత్, వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు, వైస్ ఎంపీపీలు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**రావికమతం, డిసెంబర్ 21, మేజర్న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు , ఎంపీపీ పైలరాజు కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు దీనిలో భాగంగా కార్యకర్తలు హ్యాపీ బర్త్ డే జగన్ అన్న నినాదాలు చేశారు ముఠా కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

# వైసీపీకి ఓటమి భయం మొదలైంది

### - యువగలం పాదయాత్ర ముగింపు కాదు
### - నవ శకానికి ప్రారంభం
### - కోటబొమ్మాళి తెదేపా నాయకులు



**కొటబొమ్మాళి, డిసెంబర్ 21, మేజర్న్యూస్:** తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వేదికపై చూసిన తర్వాత వైసీపీలో ఓటమి భయం మొదలైందని టెక్కలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరి ప్రసాద్ రావు, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్ యలమల విజయలక్ష్మి కామేశ్వరావు, మాజీ ఎంపీపీ త్రర రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఎన్టీఆర్ భవన్లో విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా టీడీపీ - జనసేన పొత్తు చారిత్రాత్మకని ఇది ఆంధ్రప్రదేశ్ కి చాలా అవసరమని, టిడిపి జనసేన రెండు పార్టీల వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసుకునేది కాదని ఆంధ్రుల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసుకుందని తెలిపారు. అంతేకాకుండా యువగళం పాదయాత్ర విజయవంతమైన సందర్భంగా నారా లోకేష్ బాబును అభినందించారు. అలాగే యువగళం పాదయాత్ర ముగింపు సభ "యువగళం - నవ శకం " బహిరంగ సభకు వచ్చి, విజయవంతం చేసిన టెక్కలి నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు, నాలుగు మండలాలు నుండి వచ్చిన తెలుగు దేశం పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, తెలుగు దేశం పార్టీ కుంటుభ సభ్యులుకు మరియు జన సైనికులుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదపూర్వక ధన్యవాదలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరాడ పెద్ద గోవిందా, ఎస్. రామ్ కుమార్, పట్ట సింహాచలం, గుండి లక్ష్మణరావు, సింహ నారాయణరావు, దేవాది సింహాద్రమ్మ, కర్రీ అప్పారావు, కర్రీ అల్లయ్య, జెసిపి రాంబాబు, హనుమంత అప్పలరాజు, నరసింహులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దౌర్జన్యం కేసులో వ్యక్తి అరెస్టు

**సంతబొమ్మాళి, డిసెంబర్ 21, మేజర్న్యూస్:** మండలం లోని గొద లాం గ్రామం సమీపంలో రొయ్యలు చెరువుల యజమాని పై దౌర్జన్యం చేసిన కేసులో ఇదే గ్రామానికి పిట్ట పాపారావు ను గురువారం అరెస్టు చేశామని ఎస్ ఐ మధుసూదన రావు తెలిపారు. ఈ కేసుకు సంబందించి ఎస్ ఐ తెలిపిన వివరాలు ప్రకారం విశాఖపట్నం కు చెందిన జీరు వెంకట రెడ్డి 58ఎకరాలు లీజు కు తీసుకొని రొయ్యలు చెరువులు నిర్వహిస్తున్నారని ఎస్ఐ తెలిపారు . ఎక్కడ నుంచో వచ్చి మా ప్రాంతం లో రొయ్యలు చెరువులు చేయడం ఏంటని పలుమార్లు బెదిరించి డబ్బులు గుంజుకున్నాడన్నారు. ఈ విదంగా ఈ ఏడాది ఏప్రిల్ 23తేదీన 30వేలు రూపాయలు ఫోన్ పే ద్వారా తీసుకున్నాడన్నాడని ఎస్ ఐ తెలిపారు. ఇదే విదంగా గత వారం రోజులుగా సదరు యజమాని ని వేదిస్తూ దుర్భషాలాడుతా, దాడికి పాల్పడి న మేరకు వెంకట రెడ్డి పిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు నిందితుడ్ని అరెస్టు చేసి కోర్టు లో హాజరు పరచగా కోర్టు రిమాండ్ విధించిందని ఎస్ ఐ తెలిపారు.

# వెలుగు కార్యాలయంలో అడ్డ దారిలో నిధులు మళ్లింపు

## ఏపిఎం, సీసీ లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు స్పందనలో ఫిర్యాదు

**సంతబొమ్మాళి, డిసెంబరు 21, మేజర్న్యూస్:** సంతబొమ్మాళి మండలం వెలుగు కార్యాలయంలో ఎంఎంఎస్ (మహిళ మండలి సంఘం) నిధులు అడ్డదారిలో మళ్లించి ఏపీఎం, సిసి లు కాజేసారని జిల్లా కలెక్టర్ స్పందన లో ఇటీవల పిర్యాదు చేశారు. నిబంధనలు కు విరుద్ధంగా మండల మహిళా సమాఖ్య నిధులు విఓఏ ల వ్యక్తి గత ఖాతాలకు చెక్కు రూపంలో మళ్లించి మల్లి వారి ఖాతాలలోకి తీసుకున్నారని పిర్యాదు లో పేర్కొన్నారు. అలా ఎందుకు చేస్తున్నారని అడిగినందుకు సంతబొమ్మాలి మండల వెలుగు ఏపీఎం తనను ఉద్యోగం నుంచి తొలగించారని మండలంలో లింగుడు క్లస్టర్ కు చెందిన పాలవానిపేట వివోఏ పరపటి సుమలత స్పందన ఫిర్యాదులు పేర్కొన్నారు. విఓఎ గా గత మూడు సంవత్సరాల నుంచి పని చేస్తున్నానని ఎంఎంఎస్ ఎకౌంటు నుండి తన సొంత ఎకౌంటు కి చాలా సార్లు చెక్కు రూపంలో కొంత అమౌంట్లను పంపించే వారని, వాటిని క్యాష్ రూపంలో ఏపిఎం, సీసీలకు అందించానని సుమలత ఫిర్యాదులో తెలిపారు. కొన్ని సందర్భాల్లో ఫోన్ పే ద్వారా కూడా పంపించానని తెలిపారు. అయితే ఇలా ఎంఎంఎస్ ఎకౌంటు నుండి తన ఖాతాలోకి ఎందుకు డబ్బులు పంపిస్తున్నారని ఏపిఎం ను ప్రశ్నించినందుకు నీకు చెప్పవలసిన అవసరం నాకు లేదంటూ, ఏపీఎం చెప్పినట్లు వినకపోతే విధులనుండి తొలగిస్తానని బెదిరించి సుమలత కు ఉద్యోగం నుండి తొలగించారని స్పందన ఫిర్యాదులో కలెక్టర్ కు తెలిపారు. ఈ విషయంపై గతంలో పీడి (ప్రాజెక్ట్ డైరెక్టర్) కు ఫిర్యాదు చేసిన స్పందించలేదని, ఇప్పటికైనా కలెక్టర్ వారు స్పందించి విచారణ జరిపి ఏపిఎం సీసీల పై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు. ఏపిఎం, సీసీలకు, సుమలత ఫోన్ పే ద్వారా పంపించిన ఆధారాలను ఎంఎంఎస్ ఎకౌంటు నుండి తన సొంత ఖాతాలోకి జమ అయిన బ్యాంక్ స్టేట్ మెంట్ ఆధారాలు స్పందనలో అందించారు. దీనిపై సంతబొమ్మాళి వెలుగు ఏపిఎం సూర్యనారాయణకు మీడియా బృందం వివరణ కోరగా ఎం ఎం ఎస్ నిధులు లలో ఏటువంటి అవినీతి జరగలేదని, వెలుగు కార్యక్రమాలలో ఎలక్షన్, మీటింగ్ నిర్వహించేటప్పుడు భోజనాలకు కొన్ని ఇతర ఖర్చులకు ఎంఎంఎస్ ఎకౌంటు నుంచి ఆమె అకౌంట్లోకి పంపించి ఆ డబ్బులను ఖర్చు చేసేవారుమని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చినప్పుడు ఆమె అకౌంట్లోకి డబ్బులు పంపించి భోజనాల కోసం ఖర్చు చేసే వారిని అన్నారు. ఆమెను విఓఎ (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) గా విధుల నుండి తప్పించినందుకు వెలుగు అధికారులపై బురద జల్లుతున్నారని తెలిపారు.

# బైజ్యూస్ టాబ్ ల పంపిణీ



**నెల్లిమర్ల, డిసెంబర్ 21, మేజర్న్యూస్:** రామ తీర్థం ఉన్నత పాఠశాల విద్యార్థులకు పంపిణీ జరిగింది. గురువారం రామ తీర్థం ఉన్నత పాఠశాలలో సి ఎం జగన్ మోహన్ రెడ్డి జన్మ దిన సందర్భంగా విద్యార్థులకు ఎంపి బెల్లాన చంద్ర శేఖర్, ఎమ్మెల్యే బడ్డు కొండ అప్పల నాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పి. సురేశ్ బాబు చేతుల మీదుగా బైజ్యూస్ టాబ్ ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల 64మంది 8వ తరగతి విద్యార్థులకు డిజిటల్ తరహా నాణ్యమైన విద్యను అందించ దానికి ట్యాబ్ లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయకర్త అంధవరపు సూరిబాబు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, నగర పంచాయతీ వైసిపి అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, వైస్ ఎంపిపిలు సారికి వైకుంఠ నాయుడు,పతివాడ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కంచ రాపు రాము, ఎం ఈ ఓ -2 ఈపు విజయ్ కుమార్, హెచ్ ఎం ఎస్ ఆర్ ఎల్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం



**తెర్లాం, డిసెంబర్ 21, మేజర్న్యూస్:** మండల పరిధిలోని లోచర్ల గ్రామంలో జెమ్స్ ఆసుపత్రి వైద్యాధికారులు ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎం వెంకట్ నాయుడు ఆధ్వర్యంలో సుమారు 350 మంది రోగులకు సాధా రణ చికిత్సలు దీర్ఘకార వ్యాధులకు చికిత్స అందించి ఉచిత మందులు పంపిణీ చేశారు. అలాగే కీళ్ల నొప్పులు కళ్ల తనిఖీలు వంటి వ్యాధులకు పరీక్షలు జరిపి ఉచిత రీతినా ఆపరేషన్లకు కొంతమందిని ఎంపిక చేశారని గ్రామ సర్పంచ్ ప్రతినిధి గర్భాపు మునిస్వామి ఒక ప్రకటనలో తెలిపారు .వైద్య బృందానికి పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మునిస్వామి అనే కసౌకర్యాలు ఏర్పాటు చేసి రోగులకు వైద్య సౌకర్యాన్ని వైద్య సిబ్బందికి తగిన ఏర్పాట్లు చేసి కృత కృత్యాలు అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు రోగులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# బంగారం చోరీ కేసులో వ్యక్తి అరెస్టు

**సంతబొమ్మాళి, డిసెంబర్ 21, మేజర్న్యూస్:** మండల కేంద్రం సంత బొమ్మాళి లో ఇటీవల జరిగిన బంగారం చోరీ కేసులో ఇదే గ్రామానికి చెందిన జలుమూరు అప్పన్న ను గురువారం అరెస్టు చేశామని ఎస్ ఐ మధు సుధన రావు తెలిపారు. ఈ చోరీ కి సంబంచిన ఎస్ ఐ తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల 19తేదీన సంతబొమ్మాళి గ్రామానికి చెందిన తలగాపు జోగమ్మ తన ఇంట్లో బంగారం చోరి జరిగిందని పిర్యాదు చేసి ఒక వ్యక్తి పై అనుమానం వ్యక్తం చేశారన్నారు. ఈ మేరకు నిందితుండిని స్థానిక బస్టాండ్ లోగురువారం పట్టుకొని విచారించగా తానే చేసానని అంగీకరించి గా అతని వద్ద నుంచి దొంగిలించిన 8 1/2తులాలు బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నమన్నారు. ఈ మేరకు ముద్దాయిని అరెస్టు చేసి కోర్టు లో హాజరు పరచగా రిమాండ్ కు తరలించారని ఎస్ ఐ తెలిపారు.

# విద్యుత్ ఛార్జీలు పెంపుపై బీజేపీ నిరసన ర్యాలీ




**రణస్థలం, డిసెంబర్ 21, మేజర్న్యూస్:** రాష్ట్రంలో వైసీపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు కట్టలేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని బిజెపి విజయ నగరం అధ్యక్షులు నడుకుదుటి ఈశ్వరరావు ఎన్.ఇ.ఆర్ ఆధ్వర్యంలో కార్యాల యం వరకు వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రణస్థలం విద్యుత్ సబ్స్టేషన్ కార్యాలయం ఏఈ శ్రీనివాసరావుకి వినతిపత్రం అందజేశారు. రణస్థలం తాసిల్దార్ కిరణ్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. రణస్థలం 16వ నెంబర్ జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేశారు.

# క్రిష్టియన్ సంఘాల తో ప్రజా అభ్యర్థి సిరిపురం



**కొత్తూరు, డిసెంబర్ 21, మేజర్న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో గల క్రిష్టియన్ సంఘాల ప్రతినిధులతో ప్రజా పార్టీ అభ్యర్థి సిరిపురం తెజేశ్వరరావు భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిష్టియన్ల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు.పాతపట్నం నియోజకవర్గం లో దళిత గిరిజన సమస్యలు పరిష్కారం కోసం తాను రూపొందించిన ప్రణాళికలు గూర్చి వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా అభ్యర్థిగా పోటీ చేస్తానని అందుకు మీ మద్దతు కావాలని వారిని కోరారు.పాతపట్నం నియోజకవర్గం వెనుకబాటి తనానికి కారణాలు వాటి పరిష్కారాని తగిన సూచనలపై చర్చించారు.ప్రజా అభ్యర్థి సిరిపురానికి రాబోయే ఎన్నికలకు క్రైస్తవ సంఘాలు మద్దత్తు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండలం క్రిష్టియన్ పాస్టర్ పెలోషిప్ వ్యాక్యో పదేశకులు రాజు జోసయ్య, శారద కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సి ఇ ఓ సూర్య ఎంవిజి పాల్, పనుకు సూర్యనారాయణ, డేవిడ్ రాజు,భార్దాన్ జోయల్, రవి అంబేద్కర్, కుమార్, ఇస్సాక్, టి జి పాల్ ఇతర పాస్టర్లు పాల్గొన్నారు.

### పేదరికంలో విరిసిన విద్య కుసం కూలి

# కుమార్తె పోలీస్ ఎస్సైగా ఎంపిక

**రామభద్రపురం,డిసెంబర్ 21, మేజర్న్యూస్:** పేదరికంలో కూడా పట్టుదల ఏకగ్రీవత్వం ఉన్నత చదువులు కాకుండా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్గా ఎంపిక పేదరికంలో విద్య కుశముగా నిరుపేద కూలీ జీవనం సాగిస్తూ తండ్రి ఉన్నత చదువులు కోసం ప్రోత్సహిస్తూ ఆమె ఏకాగ్రతతో పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్గా కావడంతో గర్వకారంగా బుధవారం రాత్రి వెలువడిన ఎస్సై ఫలితాలలో మండలంలో ఆరితడ్ గ్రామానికి చెందిన కిల్లాడి సంధ్య ప్రాథమిక విద్య తోపాటు ఇంటర్ డిగ్రీ ప్రభుత్వ పాఠశాలలో సాంఘిక సంక్షేమ హాస్టల్లో చదవడం విశేషం చదువులలో పోటీతత్వం అలవర్చుకొని ఈ స్థాయికి రావడం సంతోషమని పలువురు సంతోషిస్తున్నారు తండ్రి దినసారు కూలీ చేసుకుంటూ ఈమె ఈ స్థాయికి చేరుకుందని తండ్రి కృపారావు తల్లి విమలమ్మకు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు వీరిలో సంధ్య చిన్నదాయి పట్టుదలతో చదవడంతో ఎస్సీగా ఎంపిక కావడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఈమె మొదట ప్రయత్నంలో ఎస్సీ గా ఎంపిక కావడం పట్ల సర్పంచ్ పింకు పుష్పమ్మ మాజీ సర్పంచ్ పింక్ భీమయ్య గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు విజయవంతం

### ఇది ముగింపు సభ కాదు - రానున్న రోజుల్లో నూతన నవ శకంగా అవతరణ: బేబి నాయన

బొబ్బిలి డిసెంబర్ 21(మేజర్ న్యూస్): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభ విజయవంతం అయ్యిందని బొబ్బిలి తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఆర్ వి ఎస్ కె రంగారావు (బేబి నాయన) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముగింపు సభకు నెల్లిమర్ల నియోజకవర్గం,భోగాపురం మండలం,పోలిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ అతిరథ మహారధుల అందరి సమక్షంలో సుమారు 6 లక్షల మంది తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అందరితో కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ యువగళం ముగింపు సభ కాదని రేపు భవిష్యత్తులో రాబోయే నూతన నవశకంగా అవతరిస్తుందని నిన్న జరిగిన ఈ సభాముఖంగా ప్రజలందరికీ తెలియజేయడం జరిగింది. జగన్ రెడ్డి అక్రమంగా పరిపాలన సాగిస్తూ ప్రశ్నించే గొంతులను నొక్కేస్తూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసే రోజులు పోయే సమయం దగ్గరలో ఆసన్నమైందని ఈ యొక్క సభ ద్వారా తెలుగుదేశం పార్టీ అధినేత గౌరవ చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఈ యొక్క వైసీపీ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ పొత్తు.... రెండు పార్టీల వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసుకుంది కాదని,ఈ పొత్తు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు బాగుకోసం ఏర్పాటు చేసేదని తెలియపరచడం జరిగింది. జగన్ రెడ్డి విద్య వైద్యం రహదారులతో సహా అన్ని రంగాలను నాశనం చేసి రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను మార్చారని ఈ పత్రిక ముఖంగా తెలియపరుస్తున్నాను. వీటన్నిటిని సరైన సక్రమమార్గంలో నడిపించే విధంగా చేయాలంటే తెలుగుదేశం



పార్టీ జనసేన పార్టీ ఉమ్మడిగా సాగ ఈ ప్రయాణంలో ఆంధ్రప్రదేశ ప్రజలందరూ కలిసి మన ప్రభుత్వాన్ని ఏర్పరచుకొని భవిష్యత్తు తరాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాబోవు 2024 ఎలక్షన్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ పొత్తులో మనం మన నాయకుడు చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసి మన 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరినీ కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలియపరుస్తున్నాను.ఈ యొక్క యువగళం-నవశకం పాదయాత్ర ముగింపు సభకు ఎన్నో ప్రయాసలు పడుతూ రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసి సభను ఇంత ఘన విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు,ఇరు పార్టీ శ్రేణులకు అందరికీ మనస్పూర్తిగా అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**గజపతినగరం, డిసెంబరు 21, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి, వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం మండల నాయకులు ఘనంగా చేపట్టారు. .ముందుగా ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పిటిసి గార తౌడు, నాయకులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బెల్లాన త్రినాథ్, మండల సురేష్, సామంతుల పైడి రాజు, కనకల సుబ్రహ్మణ్యం, కర్రీ నానాజీ ,కర్రీ రామ్ నాయుడు, గేదెల జగదీష్, రామకృష్ణ ,గద్ద రమేష్, పైడిపినాయుడు, ఇజ్రాతు రామ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె బాట వీడేది లేదు

### -అంగన్వాడీల జిల్లా ఉప కార్యదర్శి బలగ రాధ



**సాలూరు, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** అంగన్వాడిల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేంతవరకు సమ్మె బాటను విడిచేది లేదని పార్వతీపురం మన్యం జిల్లా అంగనవాడిల జిల్లా ఉప కార్యదర్శి బలగ రాధ తెలిపారు. సాలూరు పట్టణంలో గురువారం సమ్మె 10వ రోజున అంగన్వాడి కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి మానవహారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీల జిల్లా ఉప కార్యదర్శి బలగ రాధ మరియు సిఐటియు జిల్లా ఉప కార్యదర్శి ఎన్ వై నాయుడు లు అంగన్వాడీలను ఉద్దేశించి మాట్లాడారు. అంగన్వాడీల జిల్లా ఉప కార్యదర్శి రాధ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల అక్కచెల్లెళ్లపై మానవత దృక్పథంతో ప్రజలకు వారు అందిస్తున్న సేవలను పుట్టించి కనీస వేతనాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పాద యాత్రలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అలాగే గత ప్రభుత్వం లో అంగన్వాడి కార్యకర్తకు పదివేల 500 రూపాయలు చొప్పున, ఆయాకు 6000 రూపాయలు చొప్పున గౌరవ వేతనం ఇచ్చేవారని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వెయ్యి రూపాయలు మాత్రమే పెంపుదల చేశారని ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దలు అందరూ గమనంలోకి తీసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా అంగన్వాడీలు గత పది రోజుల్లో నుండి తమ యొక్క న్యాయమైన హక్కులు కొరకు శాంతియుతం గా చేపడుతున్న సమ్మెను విచ్ఛిన్నం చేయడం కోసం కుట్రపూరితమైన చర్యలు చేపడుతుందని ఆరోపించారు. కావున ఇలాంటి బెదిరింపులకు అంగనవాడీలు భయపడేది లేదని తమ యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కారమయ్యే వరకు సమ్మెను మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ సమ్మెలో సాలూరు ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు మరియు రూరల్ ప్రాజెక్టు అంగన్వాడీల సెక్టార్ లీడర్లు శ్యామల, పార్వతి, రవణమ్మ, గౌరిశ్వరి, శశికళ, నారాయణమ్మ, తిరుపతమ్మ మొదలగు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

### నూతన వాలంటీర్లకు నియమాక పత్రాలు

## అందజేసిన మున్సిపల్ ఛైర్మన్ మురళి



**బొబ్బిలి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణ పరిధిలో పలు వార్డ్ లలో ఇటీవల నిర్వహించిన మౌఖిక పరీక్షలో నూతన వాలంటీర్లుగా ఎంపికైన అభ్యర్థులకు నియమక పత్రాలు గురువారం అందజేశారు. బొబ్బిలి పట్టణ పరిధి లో గల వాలంటీర్లకు మున్సిపల్ కార్యాలయంలో గౌరవ మునిసిపల్ ఛైర్ పర్సన్ సావు వెంకట మురళీకృష్ణ రావు చేతులు మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సక్రమంగా బాధ్యతలు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ గోలగాని రమాదేవి, 14 వ వార్డ్ కౌన్సిలర్ శీర శ్రీలక్ష్మి , 27వ వార్డ్ కౌన్సిలర్ ప్రతినిధి ఓమ్మి రామారావు, 31వ వార్డ్ కౌన్సిలర్ ప్రతినిధి చోడిగింజల రాజ్ గోపాల్ నాయుడు, వైసిపి నాయకులు రమేష్ మరియు మున్సిపల్ మేనేజర్ శివ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది హాజరయ్యారు.

## 26 నుండి పురపాలక సంఘాల కార్మికుల సమ్మె

**పాలకొండ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పురపాలకు సంఘాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, అందుకే ఈనెల 26 నుండి నిరవధిక సమ్మెకు కాంట్రాక్ట్ కార్మికులందరూ వెళ్లాల్సి వస్తుందని, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ మరియు సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు అన్నారు. గురువారం పాలకొండ నగర పంచాయతీ మస్తరు పాయింట్లో కార్మికులతో మాట్లాడుతూ రాష్ట్రంలో మాట్లాడు కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని జగన్ గారు హామీ ఇచ్చి ,నేడు అమలు చేయలేదని ,కాంట్రాక్టు వర్కర్లందర్నీ మున్సిపాలిటీలో పర్మిట్ చేయాలని, సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్, ఇవ్వాలని, చనిపోయిన కుటుంబాల వారికి ఉద్యోగాలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు సమ్మె కొనసాగిస్తామని ,పురపాలక సంఘాల్లో వచ్చే సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పడాల భాస్కరరావు సిహెచ్ సంజీవి సురేష్ పడాల వేణు వండాన ఆంజనేయులు విమల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోటదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



**పాలకొండ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పాలకొండ ఇలవేల్పు శ్రీ కోటదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని కార్గిల్ జంక్షన్ వద్ద వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస నివాళులు అర్పించారు. పేదవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంతి స్వగృహం వద్ద సీనియర్ నాయకులు పాలవలస రాజశేఖరం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైయస్సార్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు



**అరకులోయ, డిసెంబర్ 21, మేటర్‌న్యూస్:** అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పేద ప్రజల ఆత్మబంధువు, జనహృదయనేత అయిన ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలను వైసీపీ శ్రేణులు, గిరిజన ఉద్యోగులు, గిరిజనులు కన్నుల పండువగా నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రం అరకులోయలో కొందరు, గిరిజన గ్రామాలలో మరికొందరు సీఎం బర్తడే సంబరాలను వైభవంగా జరిపారు. అరకులోయ మండల కేంద్రంలోని గ్రీన్ వేలి హొటల్లో పెదలబుడు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్, పలు స్వచ్ఛంద సేవా సంస్థల కార్యనిర్వాహకుడు, వైసిపి టికెట్టు ఆశిస్తున్న సమర్ధి.రఘునాథ్ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. సీఎం బర్తడే సందర్భంగా జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ కేక్ కట్ చేసి వైసిపి నాయకులు, కార్యకర్తలకు ఆయన పంచిపెట్టారు. సుమారు 100 మంది నిరుపేద మహిళలకు చీరలు, ఏరియా ఆసుపత్రి రోగులకు పాలు, రొట్టెలు, పండ్లను సమర్ధి.రఘునాథ్ పంపిణీ చేసి అందరి ఆదరాభిమానాలు అందుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన నేత సమర్ధి.రఘునాథ్ మాట్లాడుతూ నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత ముఖ్యమంత్రి జగన్ అన్నారు. జనం కోసమే జగన్, జగన్ కోసమే జనం అన్న రీతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉందని ఆయన చెప్పారు. జగన్ పరిపాలనతో రాష్ట్రం ఎంతో సుభిక్షంగా ఉందని కాగా! కరసాని శ్యాంసుందర్ సేవా ఆర్గనైజింగ్ వారి ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని వృద్ధ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. దీనికి ముందు వైఎస్ రాజశేఖర్రెడ్డి విగ్రహానికి ఏఎంసి డైరెక్టర్ కె. రాందాస్, విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ పీతల. అర్జున్, పెదలబుడు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ సమర్ధి. రఘునాథ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. డైరెక్టర్ కె. రామదాస్ నేతృత్వంలో ఓ వృద్ధ మహిళ చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. సీఎం పుట్టినరోజు సందర్భంగా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, వైసీపీ టికెట్ రేసులో ఉన్న జంపరంగి. అశ్వద్ధామ స్థానిక ఏరియా ఆసుపత్రి రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. వార్డు వార్డు కలియతిరిగి రోగులను ఆయన పరామర్శించారు. వైసిపి గిరిజన యువ నాయకుడు, మాజీ సర్పంచ్ పాంగి.చిన్నారావు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మునుపెన్నడూ లేని విధంగా ఈ ఏడాది నియోజకవర్గమంతటా సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కిల్లో.సత్యానందం, జె. అర్జున్, కొర్రా.రామారావు, రాందాస్, కిముడు. హరి, కిల్లో. గాసి, కొర్ర. సన్యాసి, గురుమూర్తి, తాంగుల.రామ్మూర్తి, మండి, లక్ష్మి, వాసుదేవ్, సుబ్బారావు, మోహన్ రావు, బురిడీ ఉపేంద్ర, సామ రెడ్డి తమ్మన్న ,విశ్వనాథం, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదివాసీ గిరిజన సంఘం నేతల అరెస్ట్

**అరకులోయ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చింతపల్లి పర్యటన సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు, జెడ్పిటిసిను పోలీసులు గురువారం హౌస్ అరెస్ట్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి పర్యటనలో ముఖ్యమంత్రికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకుగాను ముందస్తుగా ఆదివాసీ గిరిజన సంఘం నాయకులను గృహనిర్బంధం చేశారు. ప్రశాంత వాతావరణంలో ముఖ్య మంత్రి పర్యటన విజయవంతంగా ముగిసిపోయేలా చర్యలు తీసుకున్న పోలీసు యంత్రాంగం ఆదివాసీ గిరిజన సంఘం నాయకులను అదుపులోకి తీసుకుంది. సిపిఎం అల్లూరి సీతారామరాజు జిల్లా నాయకులు పాచిపెంట.అప్పలనర్స, బోండా.సన్నీ బాబు, ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్, అనంతగిరి మండల జెడ్పీటీసీ దీసరి.గంగరాజులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. గిరిజన నాయకుల నివాస గృహాలను వేకువ జామున చుట్టుముట్టిన పోలీసులు, హొంగార్డులు



సంయుక్తంగా ముందు జాగ్రత్తలు తీసుకుని నాయకులు తప్పించుకోకుండా వారికి విషయాన్ని వివరించి శాంతియుత వాతావరణం లో గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన పాచిపెంట.అప్పలనర్స, దీసరి. గంగరాజు, పొద్దు.బాలదేవ్, బోండా. సన్నీబాబు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడానికి ఆదివాసీ గిరిజన నాయకులను నిర్బంధించి అరెస్టులు చేయడం న్యాయమేనా? అని ప్రశ్నించారు. గిరిజన ప్రాంతంలో జీవో నెంబర్3కి చట్టబద్ధత కల్పించి ఆదివాసులకు నూరు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగ సమస్యను నివారించడంలో భాగంగా ఆదివాసీ మెగా స్పెషల్ డీఎస్సీని ప్రకటించాలని, కాఫీ రైతులకు బకాయి పడ్డ కోట్లాది రూపాయలను వెంటనే విడుదల చేయాలని, పివిటిజీలకు అంత్యోదయ రేషన్ కార్డులు, పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేసి నందుకు తమను గృహనిర్బంధం చేశారని వారు చెప్పారు.

## వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



**బొబ్బిలి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీ యస్. శ్రీనివాసరావు ప్రజలకు సూచించారు. గురువారం క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ రాతి పని వారి వీధి, కోరాడ వీధి, షాదీఖానా ఏరియా, అంట్యాకుల వీధి, వేణు గోపాలస్వామి కోవెల జంక్షన్ మరియు తాండ్ర పాపారాయ బొమ్మ ఏరియాలలో పర్యటించారు. వీధుల్లో విస్తృతస్థాయి పర్యటన జరిపి ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాల గురించి మరియు పారిశుద్ధ్య నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు కార్మికులు వస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను పంపిస్తున్నది లేనిది వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాయి గణపతి థియేటర్ ఏరియాలో ఖాళీ స్థలంలో చెత్తలు వేస్తున్నట్టుగా గుర్తించి వాటిని తొలగించాలని ఆదేశించారు. వీధులను పరిశుభ్రంగా ఉంచాలని కాలువలో చెత్తలు వేస్తే జరిమానులు తప్పవని తెలియజేశారు.

## లైంగిక వేధింపులపై సమాచారం ఇవ్వండి

### కొత్తకోట ఎస్సై లక్ష్మణరావు



**రావికమతం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** తరగతి గదులు, పాఠశాల ఆవరణ, బస్ స్టాప్ తదితర ప్రదేశాలలో లైంగిక వేధింపులు ఎదురైన పక్షంలో విద్యార్థులు ధైర్యంగా పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయాలని కొత్తకోట ఎస్ఐ లక్ష్మణరావు పిలుపునిచ్చారు మండలంలో కొత్తకోట జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం విద్యార్థినిలకు లైంగిక వేధింపులు ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు పై అవగాహన కలిగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు బాలికలతో అసభ్యకరంగా మాట్లాడడం అఖిల చిత్రాలు చూపడం ప్రైవేటు పార్టీలు తాకడం లైంగిక నేరమన్నారు వీటినుంచి బాలికలను రక్షించేందుకు పోక్సో చట్టం అమల లో ఉందని తెలిపారు ఇటువంటి సంఘటనలు ఎదురైనప్పుడు 100 నెంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వలన ప్రమాదాలుకు ఆస్కారం ఉండదు అన్నారు బస్సులో ఫుట్ బోర్డు ప్రయాణం ఆటోలో పరిమితి కి మించి పాఠశాలలకు వెళ్లడం మానుకోవాలని హితవు పలికారు ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ యుగం నడుస్తున్నందున సైబర్ నేరాలు రోజు రోజుకు కొత్త పుంతలు తొక్కుతున్నాయన్నారు. వీటి పట్ల పూర్తి అవగాహన కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. వీలైనంతవరకు స్మార్ట్ ఫోన్ను ఉపయోగించడం తగ్గించుకోవాలని సూచించారు.

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



**పాలకొండ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా కార్యవర్గ సమావేశం గురుబిల్లి అప్పలనాయుడు అధ్యక్షతన స్థానిక అభయ ఆంజనేయ స్వామి ఆలయం ఆవరణలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభల కరపత్రం విడుదల చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ప్రవేశపెట్టిన తీర్మానాలను చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. రాష్ట్ర మహాసభలకు సభ్యత్వం ప్రాతిపదికన 20 మంది ప్రతినిధులు వేల్లుటకు తీర్మానించడం జరిగింది. రాష్ట్ర మహాసభలకు జిల్లా నుండి నిధి వసూలు చేసి పంపించుటకు జిల్లా పెద్దలు,అభిమానులు,రైతు శ్రేయోభిలాషులు సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ధాన్యం కొనుగోలు సమయంలో స్థానిక మిల్లర్లు రద్దు పేరుతో క్వింటాకు ఐదు కేజీలు చొప్పున అదనంగా సేకరిస్తూ రైతులపై అదన భారాన్ని మోపటాన్ని సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. దీనిపై స్థానిక ఆర్డిఓ మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని రైతులకు జరుగుతున్న అన్యాయం పై తెలియజేయాలని సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనకు వెనుకాడేది లేదని తెలిపారు. తుఫాన్ ఫలితంగా జిల్లాలో అక్కడక్కడ తడిసి రంగు మారే అవకాశం ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి రైతును ఆదుకోవాలి. రంగు మారిన ధాన్యానికి మిల్లర్లు అదనంగా ధాన్యం ఇస్తే గాని అన్లోడ్ చేయడం లేదు. కనుక ప్రభుత్వం నేరుగా ఆ ధాన్య సేకరణ చేయాలనీ సమావేశం విజ్ఞప్తి చేస్తుంది. జంబ్లింగ్ విధానం వల్ల రైతు చాలా తీవ్ర ఇబ్బందులు గురయ్యాడని దీనిపై పలుమార్లు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు చేసి సమస్య యొక్క తీవ్రతను తెలపడంతో జిల్లా కలెక్టర్ గారు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జిల్లా యూనిట్ ని రద్దు చేసినందుకు సంఘం ధన్యవాదాలు తెలుపుతున్నాది.సమావేశంలో కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కిమిడి రామ్మూర్తి, వావిలపల్లి రమణమూర్తి(సంఘం జిల్లా సహాయ కార్యదర్శి), బొత్స గౌరు నాయుడు (సంఘం కోశాధికారి), ఉన్నారు.

## సుడా ఛైర్ పర్సన్ గా ఆశాలత కొనసాగింపు



**నరసన్నపేట, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** సుడా ఛైర్ పర్సన్ గా కోరాడ ఆశాలతను కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో రెండవసారి శ్రీకాకుళం సుడా ఛైర్ పర్సన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కోరాడ ఆశాలతకు, సుడా ఛైర్పర్సన్ ప్రతినిధి కోరాడ చంద్రభూషణ్ గుప్తా కు శుభాకాంక్షలు తెలియజేసిన నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీధర్, పొందర కూరాకుల కార్పొరేషన్ ఛైర్పర్సన్ ప్రతినిధి రాజాపు అప్పన్న, నరసన్నపేట నియోజకవర్గ వైసీపీ నాయకులు.

### గోపాలవలస పంచాయితీ

## పరిధిలో భూసర్వే ప్రారంభం



**తెర్లాం, డిసెంబరు 21, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గోపాల వలస పంచాయితీ పరిధిలో గల గ్రామాల్లో గురువారము ఎట్ట కే లకు భూ సర్వే ప్రారంభం అయింది. ఈ కార్య క్రమంలో రెవెన్యూ అధికారులు అనధికార లు సర్పంచ్ ప్రతినిధి జి.వెంకటరావూ సచివాలయం సర్వేయర్ లు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి పరీక్ష విజేతలకు బహుమతులు

### - పాల్గొన్న 11 పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు



**కట్టుబొమ్మాలి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండల స్థాయి చెకుముకి పరీక్ష స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డబ్బీరు గోవిందరావు ఆధ్వర్యంలో గురువారం జరిగాయి. దీనిలో భాగంగా మండలంలోని 11 ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా వారికి జె వి వి జిల్లా కార్యదర్శి ఎస్ సంజీవరావు పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు, మండల పీఎస్ ఫోరం కన్వీనర్ కె. రవికాంత్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన పోటీల్లో ఇందులో స్థానిక శ్రీ నలంద హై స్కూల్ విద్యార్థులకు ప్రథమ స్థానం రాగా లఖందిడ్డి జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ద్వితీయ స్థానం లభించింది. విజేతలకు ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతులు (సైన్స్ జనవిజ్ఞాన వేదిక పుస్తకాలు) అందజేశారు. అలాగే పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అంతేకాకుండా ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందిన విద్యార్థులు 2024 జనవరి 7న జిల్లాస్థాయిలో జరగనున్న చెకుముకి టాలెంట్ పరీక్ష పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు, కే. శ్రీనివాసరావు, ఎస్. గోవిందరావు,కే. ఆనందరావు, అరుణకుమారి, సంధ్యారాణి, కే. భాస్కరరావు, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పాచిపెంట, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** మండలంలో గల కోటికి పంట పంచాయతీ పరిధిలో గల గోగాడ వలస గిరిజన గ్రామంలో కోటికి పెంట సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోటికి పెంట సర్పంచ్ ఎజ్జాడ అప్పలనాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి చెందిందని అన్నారు. అలాగే ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువులో ఉంచారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకుడు అని తెలిపారు. పింఛన్లు 3000 రూపాయలకు పెంచడంతో ఫించను లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి గోగాడ వలస గ్రామానికి సంబంధించిన సుమారు 45 మది వృద్ధులకు పండ్లు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు.

## తప్పులు లేని ఓటర్ జాబితా సిద్ధం కావాలి

### - డిసెంబర్ 27 నాటికి ప్రక్రియ పూర్తి

### - ఎన్నికల రోల్ అబ్జర్వర్ జే శ్యామల రావు ఆదేశం




**పార్వతీపురం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్:** ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తప్పులు లేని స్పష్టమైన ఓటర్ల జాబితా సిద్ధం కావాలని ఈ నెల డిసెంబర్ 27 నాటికల్లా తుది జాబితా ప్రక్రియ పూర్తయ్యే విధంగా ఎన్నికల ఓటరు నమోదు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్నికల రోల్ అబ్జర్వర్, ఉన్నత విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏం మాట్లాడుతూ ఓటరు ముసాయిదా జాబితా ప్రకటించిన అక్టోబర్ 27 నుండి నేటి వరకు చేపట్టిన చేర్పులు మార్పులు సవరణ వివరాలపై నివేదికలు తయారు చేయాలని తెలిపారు. ఫారం 6, 7 ,8 దరఖాస్తులు ఆధారంగా నియోజకవర్గ స్థాయి నుండి పోలింగ్ కేంద్రాల వరకు సమీక్షించారు. వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేని జాబితా ఈనెల 26 వరకు అందిన క్లైములు పరిశీలించి తుది జాబితా తయారు కావాలన్నారు. జెసి ఆర్ గోవిందరావు మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు ఉండగా అందిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించిన మీదట చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. వచ్చిన దరఖాస్తులపై సవివర వివరణలు పేర్కొంటూ పరిశీలన జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట్రావు నాలుగు నియోజకవర్గాల ఓటరు నమోదు అధికారులు పిఓ ఐటీడీఏ సీతంపేట కల్పనా కుమారి, పార్వతీపురం పిఓ సి విష్ణు చరణ్, ఆర్డీవోలు హేమలత లావణ్యలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

